THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd. 1926 102063 సంపాదకులు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No. H 92

సంపుటి: 19 సంచిక: 50 ** హైదరాబాదు, గురువారం 24-2-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిప్రతి	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

ఢిల్లీనుండి లండన్‌కు ఎక్కడా ఆగకుండా ఏరిండియా విమాన ప్రయాణం

బొంబాయి, ఫిబ్ర 23

ఢిల్లీ నుండి మాస్కోమీదుగా లండన్‌కు ఏరిండియా విమానం ఒకటి తొలిసారిగా ఎక్కడా ఆగకుండా సరాసరి ప్రయాణము జరిపింది. రెండు నగరాల మధ్యదూరం 4911 మైళ్ళు.

707 బోయింగ్ విమానం అసలు మాస్కోలో ఆగవలసివుంది గాని వాతావరణం సరిగాలేక అక్కడ దిగే వీలు లేకపోయింది. ఫిబ్రవరి 15న తెల్లవారుఝామున జరిగింది. ఈ ప్రయాణానికి 9 న్నర గంటలు పట్టింది.

కెప్టెన్ ధరుబాబోసి ఈ విమానాన్ని నడిపారు.

చక్కెరమిల్లులనుండి రైతులకు 18 కోట్లదాక బకాయిలు

కనరగుట్టమీద 19వ తేదీనవంచాయత్ రాజ్‌మంత్రి డా॥ ఎం. ఎస్. లక్ష్మీ నరసయ్య శ్రీధల్లో గెలుపొందినవారికి బహుమతులు పంపారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఎం. లోకిరెడ్డి అధ్యక్షతవహించారు.

ఆంధ్రప్రదేశ్‌లో వరదల నివారణకు రూ. 22 కోట్లు పథకం

రాజ్యసభలో డా॥ కె. యల్. రావు వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్ర 23

ఆంధ్రప్రదేశ్‌లోని మూడు జిల్లాలలో తక్కువలను అరికట్టడానికి రూ 22 కోట్లు వ్యయంఅవ్వగే పథకాన్ని వరదల నివారణకమిటీ ప్రతిపాదించినదని నేడు రాజ్యసభలో నీటిపారుదల విద్యుచ్ఛక్తి శాఖ స్టేట్ మంత్రి డా॥ కె. యల్. రావు వెల్లడించారు.

ఈ పథకం అమలు కాల్లో ప్రధాన కాలలో ప్రారంభించబడినా ఖచ్చితంగా పని ఎప్పుడు ముగించబడుతుందో వస్తుతము చెప్పడంకష్టం. ఆంధ్రప్రదేశ్‌లో 1964 లో వచ్చిన వరదలవల్ల భారీ నష్టం జరిగినప్పుడు వరదల నివారణ కమిటీని ప్రభుత్వం నియమించింది. మొత్తం వరదలవల్ల రూ 6 నుండి 12 కోట్లవరకు వస్తున్న నష్టాన్ని నిరోధించడానికి కమిటీ వివిధ సూచనలు చేసిందని డా॥ రావు వివరించారు.

వియత్నాం, చైనా సమస్యలపై శ్రీమతి గాంధీ, ఎన్క్రూమా చర్చలు

న్యూఢిల్లీ ఫిబ్రవరి 23

హోచిమిన్ వెళుతూ ఘనా అధ్యక్షులు ఎన్క్రూమా పాలంవిమానాశ్రయంలో గౌరవ సందర్శనము, భారత ప్రధాని వారితో చర్చలు జరిపారు.

వియత్నాం, భారత - చైనా పరిహద్దు సమస్యలను చర్చించారు.

చర్చల అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ భారత చైనా వివాదంలో భారతదేశపు వాదనను ఘనాఅధ్యక్షునకు వివరించినట్లు చెప్పారు.

భారతప్రధాని చెప్పినదానినితాము విన్నట్లు ఎన్క్రూమా చెప్పారు.

తాము నిర్దిష్ట కార్యక్రమమునుపెట్టి హోచిమిన్ వెళ్ళటం లేదని, వియత్నాంలో శాంతిస్థాపనకు గల అన్ని అవకాశాలనూ పరిశీలించదలచామనిఘనా అధ్యక్షులు అన్నారు.

భారత చైనా వివాదాన్ని ఎన్ క్రూమా చైనా నాయకులతో చర్చించుతారా అనివ విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానము చెబుతూ, భారత ప్రధాని శ్రీమతి గాంధీ, ఆక్రమణం తమకు తెలియదనీ, ఘనాఅధ్యక్షులు పీకింగు వెళతారు గనుక వారికి సమస్యను వివరించామని అన్నారు.

ఘనా అధ్యక్షులు విమానాశ్రయములో దిగిన వెంటనే ఉభయ దేశాల నాయకులూ అరగంట కాలం సంప్రదింపులు జరిపారు. తర్వాత ఎన్ క్రూమా రాజఘాట్, శాంతివన్, శాస్త్రి సమాధులను సందర్శించి, పుష్పాంజలి ఘటించారు. వీరితో శ్రీమతి ఇందిరా గాంధీ కూడా ఉన్నారు. తిరిగివచ్చినతర్వాత చర్చలు కొనసాగించారు. తర్వాత ఇరువురు కలసి విందారగించారు.

దుకాణాలూ, వ్యాపార సంస్థల బిల్లు

ఎట్టి సవరణలూ లేకుండా శాసన మండలి ఆమోదము

హైదరాబాద్, ఫిబ్రవరి 23

దుకాణాలూ, వ్యాపార సంస్థల బిల్లును శాసనమండలి నేడు ఆమోదించింది.

ఆంధ్రప్రాంతములోనూ, తెలంగాణ ప్రాంతంలోనూ అమలులోవున్న రెండు చట్టాల స్థానే, రాష్ట్రానికంతటికీ వర్తించే కొత్త చట్టమిది. దుకాణాలు, వ్యాపారసంస్థలూ, హోటల్సు నాటక శాలలూ, ఇతర సంస్థలకు ఇది వర్తించుతుంది. సహకార సంఘాలు నిర్వహించే వ్యాపార సంస్థలు, వసతి గృహాలు, కూడా ఈబిల్లు పరిధిలో వుంటాయి.

ఈ సంస్థలలో పని చేసే మహిళలకు ప్రసూతిసౌకర్యాలు ఇవ్వాలని చట్టం నిర్దేశిస్తున్నది- ఉద్యోగులకు జీతంతో సెలవులూ, సంవత్సరాంతములో పదిహేను రోజుల సెలవు జీతముతో ఇవ్వాలని కూడా బిల్లునిర్దేశిస్తున్నది.

ఈ బిల్లుతో మంచి క్లాజులు చాలా వున్నాయని కమ్యూనిస్టు వాయకులు మక్దుం మొహియొద్దీన్ మెచ్చుకున్నారు.

తుదిబిల్లుకు ప్రతిపక్షాలు ప్రతిపాదించిన సవరణలన్నిటిని ప్రభుత్వం నిరాకరించింది-

ఉద్యోగుల కరువుభత్యం సమస్యపై వాయిదా తీర్మానం

ఇంతకు ముందు, సభ్యులు శ్రీ రాఘవాచారి, తాము ప్రతిపాదించిన వాయిదా తీర్మానాన్ని సభాపతి దృష్టికితెచ్చారు

ప్రభుత్వోద్యోగులకూ ప్రభుత్వానికి కరువుభత్యం పెంపుదల విషయములో జరుగుతున్న సంప్రదింపులు విఫలమయి వాయనీ, అందుచేత మార్చిలో పని మానివేసేకు ఉద్యోగులుపూనుకో నిశ్చయించారనీ అందుచేత ఇదిప్రజాక్షేమం దృష్ట్యా అత్యవసర సమస్య గనుక చర్చించాలని సభ్యులు వివరించారు

తీర్మానపు వ్రాతలను ముఖ్యమంత్రికి, ఆర్థిక మంత్రికి పంపుతున్నామని వారిమండి జవాబు అందిన వెంటనే రూలింగు ఇస్తామని ఉపాధ్యక్షులు పత్రికటించారు.

నెల్లూరులోని ప్రభుత్వ పాలిటెక్నింగు కళాశాలలో సీనియర్ హిందీ పండిట్‌కోర్సు చదువుతున్న ఏడుగురు విద్యార్థులను, వారికితగిన విద్యార్హతలు లేవన్న కారణముతో కళాశాల ప్రిన్సిపాల్ తొలగించినమాట వాస్తవమేనని, విద్యాశాఖ డైరెక్టరు తోక్యం కలిగించుకోవటంచేత వీరిని తిరిగి చేర్చుకొన్నారనీ విద్యాశాఖ మంత్రి శ్రీ జలరామిరెడ్డి సభలో ఒప్పుకున్నారు సమాధానమిస్తూచెప్పారు.

....

సముద్ర మధ్యములో కృత్రిమ దీవి

ఓడలకు సముద్రములో పెట్రోల్ బంక్

హాంబర్గు, ఫిబ్రవరి 23

సముద్ర మధ్యములో కృత్రిమ దీవిని సృష్టించటము అనేది ఆశ్చర్యం మేస్తుంది. అంతర్జాతీయ టెక్నోక్రాఫికల్ అసోసియేషన్ డైరెక్టర్ ప్రొఫెసర్ కుగర్ పాధ్యమేనంటూ సమూనాలు తయారు చేశాడు, అంతేగాదు సముద్ర మధ్యములో ఓడలు నిలచి లోగ్గును, డీజిల్ నూనెను నింపుకోటానికి కృత్రిమ హార్బరులను గూడా సృష్టించవచ్చని ఆయన వాదము అదే నిజమైతే సముద్రముపై నివాసాన్ని కల్పించుకోటము ద్వారా, జనాభా సమస్య కారణముగా ఏర్పడిన నివాస సమస్య పరిష్కారమే అవుతుంది.

జర్మనీ ఉత్తర సముద్రంలో, హెలిగోలెండు దీవికి సమీపంగా 6,00,000 చదరపు మీటర్లు వైశాల్యంగల కృత్రిమమైన దీవిని సృష్టించటానికి అంతర్జాతీయ "టెక్నో గ్రాఫికలు" సంఘ డైరెక్టర్ ప్రొఫెసరు కార్లకుగర్ వాస్తురచనచేశాడు. సముద్రంలో అంత దీవిని సృష్టించటానికి సాధ్యమా అని ఆశ్చర్యం వేస్తుంది, ప్రొఫెసర్ కుగర్ దృష్టిలో అది సాధ్యమే గాకుండా ప్రమాదకరమేనటా అటువంటి దీవుల నిర్మాణానికి మార్గదర్శి అవుతుందని కూడా అంటాడు యీ పథకము ప్రసిద్ధ ఆర్కిటెక్ట్ సంస్థ టెక్నోక్రుమూహాలాన్ని పరిశీలించాయి.

హెలిగోలెండ్ దీవి అంతర్జాతీయ ప్రసిద్ధి కెక్కిన యాత్రాస్థలం, ఇచ్చట నీటి ఊటలలో స్నానము చేయటము ఆరోగ్యకరమని, ఆధునిక వైద్య శాస్త్రానికంటే వ్యాధులకోసం నయమవుతాయని ప్రతీతి. కారణముగా నిత్యము, దేశ దేశాలనుంచి వెళ్ళే తంతమంది యాత్రికులొస్తుంటారు. రోజు రోజుకు పెరిగిపోతున్న యాత్రికులకు ఈ దీవిలో తగువసతి సౌకర్యాలులేవు. కల్పించటానికి అవకాశము లేదు. అంతేగాక ఉత్తర సముద్రములో హెలిగోలెండు దీవి ఉన్నకారణ ఎన్నో శాస్త్ర ప్రయోగాలు చేయటానికి అనువుగా ఉంది. కాని ప్రయోగశాలలు నిర్మించటానికి అవకాశము లేదు, కారణముగా ఈ దీవి ప్రక్కనే కృత్రిమ దీవిని సృష్టించటం అవసరమైంది.

ఉత్తర సముద్ర తీరానికి 45 కిలోమీటర్ల దూరములో సముద్రము అడుగున ఉన్న కొండలు ఈకృత్రిమ దీవి నిర్మాణానికి అనువైన అవకాశము కల్గించాయి. సముద్రపుటడుగున ఉన్న కొండల నుండి, పైకి స్తంభాలు నిర్మించుతారు మొదట. వీటిపై కాంక్రీటుతో 500000 చ. మీటర్ల వైశాల్యముగల భూభాగము నిర్మించబడుతుంది. ఈ దీవిలో 88000 మంది నివసించటానికి అనువైన వసతి భవనాలు నిర్మించబడుతాయి. అంతేకాక సముద్ర జీవశాస్త్ర వేత్త సముద్ర మత్స్యపరిశ్రమపైన, ఉప్పు నీటిని మంచినీరుగా మార్చే విధానాలపైన, సముద్రపుటడుగున డ్రిల్ చేసే విధానాలపైన పరిశోధనలకోసం ప్రత్యేక ప్రయోగశాలలు నిర్మించబడుతాయి- మత్స్యపరిదర్శన మందిరం ఒకటి, సబ్ మెరిన్ విద్యుత్ కేంద్రము ఈ దీవిలో నెలకొల్పబడుతాయి- ఈదీవి నిర్మాణానికి 12000 లక్షల రూపాయలవుతుందని అంచనావేశారు-

విదేశాలలోని బ్రిటిష్ సైన్యాల తగ్గింపునకు నిర్ణయం

లండన్, ఫిబ్రవరి 23

ఏడెన్ సైనికస్థావరంలోని బ్రిటిష్ సేనలను 1968వాటికి ఉపసంహరిస్తామని వీలును బట్టి దూరప్రాచ్యం, దక్షిణాసియా ప్రాంతాలలోని బ్రిటిష్ సైన్యాన్నికూడా ఉపసంహరించదలిచామని బ్రిటిష్ ప్రభుత్వం ప్రకటించింది. వార్షిక శ్వేతపత్రములో ఈ విషయం వివరించబడింది.

హాంకాంగ్‌లో మరికొంతకాలము పాటు అధికసైన్యాన్ని ఉంచటము అవసరం కావచ్చని కూడా శ్వేతపత్రంలో పేర్కొన్నది. సైప్రస్, మాల్టాలలోని బలగాలను కూడా కొంత తగ్గించదలచింది.

శాసనసభలో బడ్జెట్‌పై చర్చ

హైదరాబాదు, ఫిబ్రవరి 23

1966-67వ సంవత్సరపు బడ్జెట్‌పై శాసనసభలో ఫిబ్రవరి 28 మార్చి 1, 2, 3, 4 తేదీలలో చర్చ జరుగుతుంది. 5వ తేదీన ఆర్థికమంత్రి శ్రీ చెన్నారెడ్డి చర్చకు సమాధానమిస్తారు.

శాసనసమండలిలో ప్రశ్నోత్తరాలు:

పాత్య గ్రంథాల కలన ప్రభుత్వానికిఆదాయం

వచ్చే సంవత్సరం నుండి 7 వ తరగతికి పబ్లిక్ పరీక్ష: శ్రీ ఎ. జలరామిరెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్ర 23

ప్రభుత్వకళాశాలలలో పనిచేస్తున్న ప్రిన్సిపాల్ డైరెక్టర్‌లకు గ్రేడు 1-2 లో విశ్వవిద్యాలయ గ్రాంట్లకమిషన్ నిర్ణయించిన స్కేలుప్రకారం (200-500) వర్తనగా 1 మార్చి 1961, 8 డిసెంబర్ 1964 నుండి జీతాలు ఇస్తున్నారని నేడు శాసనమండలిలో విద్యామంత్రి శ్రీ ఎ. జలరామిరెడ్డి చెప్పారు.

గ్రేడు 1 లో ఉన్న ప్రిన్సిపల్ డైరెక్టర్ లందరికి రావలసివున్న ఎరియర్స్ చెల్లించబడినాయని కూడా ఆయన వెల్లడించారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ ప్రస్తుతం ముగ్గురు గెజిటెడ్ స్కూలు ఇన్‌స్పెక్టర్ అధికారుల ఉద్యోగాలు ఖాళీఉన్నాయని విద్యామంత్రి తెలిపారు

ఇక పాంశేషికంగా విద్యాయోగ్యతలుఉన్న వ్యక్తులు లభించనందున ఇంతవరకు జిల్లా విద్యాశాఖాధికారుల ఉద్యోగాలు ఖాళీగానే ఉన్నాయి. ఆంధ్రప్రాంతంలో గెజిటెడ్ స్కూలు ఇన్‌స్పెక్టర్లను నియమించే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. తెలంగాణా ప్రాంతంలో ఈ ఉద్యోగాలను భర్తీ చేయడం కోసం విద్యాశాఖ డైరెక్టర్ ప్రతిపాదనలపై ప్రభుత్వం చేస్తున్నదని వారు వివరించారు.

విద్యాశాఖ సూతన నిబంధనలు

శ్రీరామచారికి సమాధానమిస్తూ పూర్వపు మద్రాసు ప్రెసిడెన్సీ విద్యాశాఖ నిబంధనల స్థానంలో ఏకీకృత ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ నిబంధనలను ప్రభుత్వం 7 జూలై 1964 నాడు ఆమోదించినదని, అయితే వాటిని యింతవరకు అమలుచేయడం జరగలేదని విద్యామంత్రి వెల్లడించారు.

శ్రీ విజయ రామరావుకు సమాధానమిస్తూ 1958-59 నుండి పాత్య గ్రంథాల జాతీయీకరణ ప్రారంభించబడిందని, అయితే తరగతి పాత్య గ్రంథాలనుండి మొదలు పెట్టి ఈవాటికి 7వతరగతి పుస్తకాల వరకు జాతీయీకరణ జరిగిందని విద్యామంత్రి చెప్పారు.

పాత్యగ్రంథాల ఆదాయం

ఆ తరువాత విద్యామంత్రి పాత్య గ్రంథాల వల్ల యింతవరకు వచ్చిన ఆదాయాన్ని వివరించే పట్టికను శాసనమండలికి సమర్పించారు.

1958-59లో	రూ. 1,14,798.
1959-60	,, ,, 8,15,015.
1960-61	,, ,, 18,49,875
1961-62	,, ,, 11,66,268.
1962-63	,, ,, 17,94,089.
1963-64	,, ,, 38,58,868.
1964-65	,, ,, 41,67,645.
1965-66	,, ,, 50,45,215.

(సెప్టెంబరు 65 వరకు)

పాత్య గ్రంథాలను అన్నింటిని ప్రభుత్వ ప్రెస్సులో ముద్రించడం సాధ్యంకానందున హిందీ, ఇంగ్లీషు పాత్యగ్రంథాలను ప్రయివేటు ప్రెస్సులలో ముద్రించడం జరిగిందని విద్యామంత్రి సమాధానం యిచ్చారు.

7వ తరగతి పబ్లికు పరీక్ష

7వతరగతి పబ్లికుపరీక్షలను ప్రవేశపెట్టే ప్రతిపాదనను శ్రీ వి. వి. రామారావారి శాసన మండలిలో మరిస్తూ ఈ 7వ తరగతి పబ్లికు పరీక్ష పద్ధతి "అభివృద్ధి నిరోధకమయినదని" చాలాకాలం క్రిందటే మార్చివేయబడిందని, ఇప్పుడు మళ్ళీ ఆ పద్ధతినే అమలుపరచడం సబబుకాదనిఅన్నారు.

విద్యామంత్రి శ్రీ జలరామిరెడ్డి సమాధానమిస్తూ ఈ 7వతరగతి పబ్లిక్ పరీక్షను పునఃప్రారంభించాలని రాష్ట్ర విద్యాసలహా కమిటీ సిఫార్సు చేసిన మీదటే వచ్చే సంవత్సరము నుండి ఆ పద్ధతి అమలు చేయాలని నిర్ణయం జరిగిందని చెప్పారు.

రాష్ట్ర విద్యా సలహా కమిటీలో

రాష్ట్రములోని పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా, డిగ్రీ కోర్సులలో బోధించబడుతున్న విషయాల గురించి శ్రీ ఎ. సీ. రామారెడ్డికి విద్యామంత్రి సమాధానమిస్తూ సాంకేతిక కోర్సులను ప్రత్యేకించి కొన్నింటిని బోధించాలనే అంశముపట్ల రాష్ట్ర ప్రభుత్వం సర్వేజరిపించలేదని, 1965 మార్చిలో జరిగినసమావేశంలో రాష్ట్ర పారిశ్రామిక వేత్తల సలహాలను పొంది అవసరమయిన కోర్సులను ప్రవేశపెట్టడం జరిగిందని అయన వివరించారు.

బ్యాంకుబుణాలు స్వాధీనం చేసుకోవాలని ప్రతిపాదన

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశంలో చర్చ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

పరిశ్రమలందు ముఖ్యంగా చక్కెర పరిశ్రమయందు చెరకు సప్లయి చేసిన రైతులకు చెరకు ధరకట్టి ఇవ్వకుండా చాలా మిల్లులు బకాయలు పెంచుతున్నందున ఆయా మిల్లులకిచ్చిన ప్రభుత్వ పరపతిని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్న ప్రతిపాదన నేడు కాంగ్రెసుపార్లమెంటరీపార్టీ కార్యవర్గసమావేశంలో చర్చించబడింది. ఈ ప్రతిపాదనను ప్రభుత్వస్థాయిలో పరిశీలించాలని అభ్యర్థించబడింది.

బ్యాంకులు మిల్లులకిచ్చిన ఋణసౌకర్యానికి మించిన చెరకు నిలువలు తమ వద్ద ఉంటున్నందున రైతులకు చెరకు ధర చెల్లించలేకపోతున్నట్లు మిల్లుల వారంటారు. పరపతి సౌకర్యాల్లో కట్టుబాట్లు అవసరాన్నిగురించి ఆర్థిక మంత్రి శ్రీ శచీంద్రచౌదరి వివరించారు.

చక్కెరపరిశ్రమను ప్రోత్సహించి ఈ పరిశ్రమకుగాను ఏటా 58 కోట్ల విలువగల చెరకు కొనుబడి అవుతుందనీ అందులో 40 కోట్ల రూపాయల మేరకు రైతులకు చెల్లించి ఆదుకుతుందనీ మిగతా 18 కోట్లు బకాయలుగా ఉంచబడుతున్నాయని శ్రీ శచీంద్ర చౌదరి పేర్కొన్నారు.

ముందు కూడా బ్యాంకులు పూర్తిగా మిల్లులకు అవసరమున్న స్థాయిమేరకు ఋణాలు ఇవ్వడం జరుగలేదనీ 1960-61 లో, 61-62 లో చక్కెర మిల్లులు ఏప్రిల్-మేనెలల్లో 21 టన్నుల చెరకును గానుగాడుతాయి- 75శాతం ప్రతిపదికపై మిల్లులకు 95 కోట్లదాకానే బ్యాంకులు ఋణమిచ్చేవి. ఈయేటి పరిస్థితికూడా అలాగేఉందని ఆయన చెప్పారు.

నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గసమావేశంలో ప్రధాని శ్రీమతి ఇందిర మాట్లాడుతూ విన్న కరాచీనుండి రంగూన్‌మీదుగా పెకింగ్ వెళ్తూ పాలం విమానాశ్రయములో ఆగిన ఘానా అధ్యక్షునితో తన చర్చలనుగురించి చర్చించారు. ఆసియా, ఆఫ్రికా, వియ్నాం సమస్యలతో పాటు కాశ్మీర్ సమస్యకూడా ఇరువురూ పరిశీలించినట్లామె తెలిపారు.

తాష్కెంట్ ఒప్పందం స్ఫూర్తిని గురించి ఎవ్వరుకూడా అంగీకరించారనీ వీలున్నంతవరకూ అంగీకార పరిధిని విస్తరించడమే తాష్కెంట్ ఒప్పందం స్ఫూర్తిఅని శ్రీమతి ఇందిర అన్నారు.

నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యవర్గ సమావేశం గంటన్నరకు పైగా సాగింది.

.....

రహస్యంగా చేరవేయబడే వెండి పట్టివేత

బొంబాయి, ఫిబ్ర 23

పోలీసులు ఆరున్నర లక్షల ఖరీదు చేసే వెండిని మధ్యబొంబాయిలోని విక్టోరియా గార్డెన్స్‌లో పట్టుకొన్నారు- దీనిని వర్లీయా హిందువాళ్ళ ప్రాంతానికి తరలించే ప్రయత్నం జరిగిందని పోలీసులు ప్రకటించారు.

ఈ లోహాన్ని కొనిపోతున్నవారిని కూడా కస్టమ్స్ పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు-

మార్చి తొలివారంలో ఇండో పాక్ మంత్రుల సమావేశం

కరాచీ, ఫిబ్ర 23

పాకిస్తాన్‌లో మంత్రుల స్థాయిలో సమావేశాన్ని మార్చితొలివారంలోజరుపాలని భారతప్రభుత్వం ప్రతిపాదించినట్లు భారతహైకమిషనర్ శ్రీ కేవల్ సింగ్ నేడిక్కడ వెల్లడించారు.

భారత ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపిన అనంతరం శ్రీ కేవల్ సింగ్ గత రాత్రి ఢిల్లీనుండి ఇక్కడికి వచ్చారు, ప్రధాని శ్రీమతి ఇందిర గాంధి పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు పంపిన సందేశాన్ని అందజేశారు.

ఉభయదేశాల మధ్య శాంతి, సమతి భావగాంభీర్యతల అవశ్యకతను శ్రీమతి ఇందిరాగాంధి తమ సందేశంలో తెలిపినట్లాయన అన్నారు.

శ్రీ కేవల్ సింగ్ పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌ను కలిసిన తర్వాత విలేకరులతో ముచ్చటిస్తూ అయూబ్‌ఖాన్ కూడా ఉభయదేశాల మధ్య శాశ్వత శాంతి పర్వతాలనీ సమస్యలన్నీ పరిష్కారం కావాలనీ తీవ్రమైన ఆకాంక్షను వ్యక్తంచేశారన్నారు

ఇండోపాక్ మంత్రుల సమావేశం రావల్పిండిలో జరుగుతుంది. దానికై ఆ తేదీ ఏమీ నిర్ధారించబడలేదు. బహుశా ఆతేదీ త్వరలో నిర్ణయమౌతుందనుకుంటున్నారు.

హంగెరీనుండి 25 కోట్ల ఋణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

భారత ప్రభుత్వ నాలుగో పంచవర్ష ప్రణాళిక నిమిత్తం 25 కోట్ల రూపాయల మేరకు ఋణసౌకర్యం కల్పించడానికి హంగెరీ ప్రభుత్వం సంసిద్ధతను తెలిపింది.

ప్రభుత్వ రంగములోఅవసరమయ్యే కొనుగోళ్ళు సాగించడానికి ప్రభుత్వానికి-ప్రభుత్వానికి మధ్య జరిగే సహాయముగా ఇందులో కొంతధనం యివ్వబడుతుంది- ప్రయివేటు రంగములోని పరిశ్రమలకు ఆర్థిక సహాయము రూపములో మరికొంతధనంఇస్తారు.

భారత ప్రభుత్వం ఈఋణ సహాయానికి అంగీకారం తెలిపింది.

ప్రస్తుతం హంగెరీ ఇవ్వదలిచిన ఈ 25కోట్ల ఋణానికిగాను తిరిగి భారతీయ వస్తువులు వెల్లించారు. కోర్కా అయ్యిమివం ప్రాజెక్టునిమిత్తంకూడా ఈఋణంలో కొంత వినియోగింపబడుతుంది.

మన దేశంలో త్రాగుడుకు 146 కోట్లు వ్యయం

న్యూఢి ఫిబ్ర 23

భారత దేశంలో ప్రజలు త్రాగుడు వ్యసనంకింద యేటా 146 కోట్లు వ్యయమౌతున్నట్లు శాస్త్రీయ పారిశ్రామిక పరిశోధన మండలి అంచనాల వల్ల తేలింది. ఇందులో మూడోవంతు 58 కోట్లు కావు సారా వాడకం ద్వారా వ్యయమవుతుంది. అంటే చట్టబద్ధంగా అమ్మే 90 కోట్ల విలువగలమద్యాలపై ప్రభుత్వానికి లభించే ఒక్కబూత్ మంత మంత ధనమన్నమాట. ----

కవాడిగూడా యువజన సంఘం

హైదరాబాద్, ఫిబ్ర 23

కవాడిగూడ యువజన సంఘ వార్షిక సమావేశము ఈ మధ్య శ్రీ మంతేశగారి అధ్యక్షతన జరిగినది. శ్రీయుతులు జి-లితపతి, మల్లేశ, పోచమింగం గారలుఉపన్యసించిరి- 11 మందిలోపల గీతంగానార్యవర్గముఎన్నుకోబడెను-

6వ సంయుక్త వారం

ఎస్. ఎస్. ఐ. ఫిల్మ్స్:

సాజ్ ఔర్ ఆవాజ్

(ఈస్టమన్ కలర్)

శా: జాయ్‌ముఖర్జీ, సైరాబాను,

దర్శకత్వం: సంగీతం:

సుబోధ్‌ముఖర్జీ నౌషాద్

రాయల్ ఆషా

హైదరాబాద్

ఆటలు: 8-15, 6-15, 9-30

నటరాజ్ -సికిందరాబాద్

ఆటలు: 8-30, 6-30, 9-30

-దేవలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

15వ సంయుక్త వారం

నేడే చూడండి!

అద్భుత అపురూప పరిశోధక చిత్రం.

కళాకారులు మధుసూదనరావు

గ్రామ తొమ్మిదేళ్ళ కృష్ణమూర్తి

సాగర్ సెలెక్టు

హైదరాబాద్ లోలారం

ఆటలు: 2-15, 6-00, 9-30

—వాణి రిలీజ్

రేవ వారం

సువర్ణా ఫిల్మ్స్:

ఆటబొమ్మలు

(తెలుగు)

దర్శకత్వం: జి. విశ్వనాథం

సంగీతం: కోదండపాణి

శా: ఎస్. వి. రంగారావు, కాంతారావు, రమణారెడ్డి, సత్యనారాయణ, రాజబాబు, ఎల్. విజయలక్ష్మి, గీతాంజలి, జి. వరలక్ష్మి.

దీపక్-హైదరాబాద్

ఆటలు: 8-00, 6-15, 9-30

మరియు

రాజరాజేశ్వరి- వరంగల్

రేపటినుండి

జగత్‌టాకీస్

హైదరాబాద్, హై'

—ఎస్. ఎస్. ఎ. పి.

చాంద్ర విశ్వావసు సం॥

ఫాల్గుణ శుద్ధ చవితి

రా 1-9 రేవతి రా 12-26

ఉద 11-15 మొ: 1-1 వరకు

(శాలివాహనశకము : 5-12-1887)

24-2-1966 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

24 ఫిబ్రవరి 1966 గురువారం

శాసనసభలో ముష్టియుద్ధము

—(o)—

పశ్చిమ బెంగాల్ శాసనసభలో, శాసన మండలిలో గడచిన రెండు రోజులయందు సంభవించిన అరాజక సంఘటనల వివరాలు పత్రికలలో ప్రకటితమైనవి. పశ్చిమ బెంగాల్ శాసనమండలి, శాసనసభలయందు సంభవించిన యీ "యుద్ధకాండ"కు సంబంధించిన వివరాలను పత్రికలలో చదివిన వారందరికి, ప్రత్యేకించి ప్రజాస్వామిక, పార్లమెంటరీ జీవిత విధానములో, వ్యవస్థలో విశ్వాసమున్న వారందరికి తీవ్రమైన ఆందోళన, ఆశాభంగము కలుగకతప్పవు. పార్టీ విభేదాలను విస్మరించి వివిధ వర్గాలకు చెందిన "గౌరవనీయులైన ప్రత్యేకమైన హక్కులు - గౌరవ మర్యాదలు" కలిగిన సభ్యులందరు ఒకరిమీద మరొకరు విచ్చలవిడిగా దౌర్జన్యాలకు, ముష్టియుద్ధాలకు దిగినందున పశ్చిమ బెంగాల్ శాసన మండలి, శాసన సభలను రెండు రోజుల పాటు వరుసగా వాయిదా వేయవలసివచ్చినది. గడచిన రెండు రోజుల యందు పశ్చిమ బెంగాల్ శాసనమండలి శాసనసభలయందు జరిగిన శోచనీయమైన చర్యలు మన పార్లమెంటరీ ప్రజాస్వామిక చరిత్రలో మాయని మచ్చలుగా నిలచి యుండగలవనుటలో యెంత మాత్రము సందేహము లేదు.

పత్రికలలో ప్రకటితమైన వార్తల ప్రకారము ప్రతిపక్ష సభ్యుల అక్రమ ప్రవర్తన కారణాన పశ్చిమ బెంగాల్ ఉభయసభల యందు గందరగోళము, దౌర్జన్య చర్యలు పారంభమయినవి. శాసనసభలో మొదట్ల తరువాత శాసనమండలిలో ఆర్థిక మంత్రి తన బడ్జెటు ప్రసంగాన్ని చదువడము మొదలు పెట్టినప్పుడు ప్రతిపక్ష సభ్యులు కావలెనని, ఉద్దేశపూర్వకులై సభా కార్యక్రమానికి ఆటంకము కలిగించినారు; ఫార్వర్డు బ్లాక్ కు చెందిన ఒక గౌరవ సభ్యుడు తన స్థానము నుండి లేచి ఉగ్రస్వరూపముతో ఆర్థిక మంత్రి చేతిలో నుండి బడ్జెటు ప్రసంగాన్ని గుంజుకొనినాడు; యింతటితో యిది ఆగిపోలేదు; ఉద్రిక్తత పెరిగి వివిధ పక్షాలకు చెందిన సభ్యులు ఒకరినొకరు తట్టుకోవడము, కాగితాలను, పుస్తకాలను ఒకరిమీద మరొకరు విసురుకోవడము, చివరికి రెండవనాడు ఒక ప్రతిపక్ష సభ్యునికి ముక్కు పగిలి గాయము కావడము సంభవించినవి. చేపల బజారు అల్లరిని తలపించేటి యీ అరాజక, దౌర్జన్యకాండ మధ్య స్పీకరుకు గూడ రక్షణలేని పరిస్థితి యేర్పడినది.

చివరకు పశ్చిమ బెంగాల్ శాసనసభలోనికి, శాంతిభద్రతల కొరకు, పోలీసు బలాన్ని పిలిపించవలసి వచ్చినది. పశ్చిమ బెంగాల్ శాసనసభలో, శాసన మండలిలో కొనసాగిన యీ కృత్యాలవలన చేకూరగల ప్రయోజనము యేమియును లేదు; ప్రయోజనానికి బదులు యిందువలన మన పార్లమెంటు ప్రజాస్వామిక వ్యవస్థాభివృద్ధికి తీవ్రమయిన ఆటంకము యేర్పడ గలదు. పశ్చిమ బెంగాల్ శాసనసభయందు జరిగిన యీ సంఘటనలను గురించి విన్నప్పుడు మన దేశములోని ప్రజల మనోభావాలమీద యెటువంటి ముద్రపడగలదో, విదేశీయుల ముందు యీ అసభ్యకరమైన సంఘటనలు మనను యెంతటి అపహాస్యము పాలుచేయగలవో ఊహించవచ్చును. పశ్చిమ బెంగాల్‌లో వలెనే యితర రాష్ట్రాల శాసనసభలయందు గూడ అప్పుడప్పుడు గందరగోళము జరుగుచున్నది. కొన్ని నెలల క్రిందట బెంగుళూరులో జరిగిన విప్పుల సమావేశము యిటువంటి సంఘటనలపట్ల ఆందోళనను ప్రకటించినది. వీటిని నివారించడానికి గట్టిగా ఆలోచించక తప్పదు.

హంఫ్రీ-ఇందిర చర్చలపై ప్రకటన

అమెరికా వెనకాడడంగాని, ఇండియా అనుకూలించడంగాని లేదని ప్రధాని వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

అమెరికాఉపాధ్యక్షుడు హ్యూంఫ్రే హంఫ్రీతో శర్చలసందర్భంగా తాము వియ్నాం సంఘర్షణ విస్తరించే ప్రమాదంపట్ల ఆందోళన వ్యక్తపరిచానని జెనీవా ఒప్పందం ప్రాతిపదికగా శాంతియుత పరిష్కారం సాధించవలసిన అభిప్రాయం తెలిపానని ప్రధాని శ్రీమతి ఇందిర నిన్నలోకసభలో వెల్లడించారు

హ్యూంఫ్రే ఢిల్లీలో ఉండగా కేంద్రాతిథి మంత్రి, ఆహార మంత్రి ప్రధాని కాబినెట్ మంత్రి, విదేశాంగమంత్రి, రక్షణమంత్రులతో చర్చించి చివరకు ప్రధాని శ్రీమతి ఇందిరతో సంప్రదించాడు. హంఫ్రీ-ఇందిర సమాలోచనలపైన కమ్యూనిస్టుసభ్యుడు హరేకృష్ణ మహతాబ్ అటెన్షన్ తీర్మానం తెచ్చారు.

వియ్నాంపట్ల భారతదేశపైఖరిని హ్యూంఫ్రే హంఫ్రీ అవగాహనచేసుకున్నాడని కూడా శ్రీమతి ఇందిర అన్నారు. వియ్నాం విషయంలో అమెరికా విధానాన్ని బలపరచకుండా అమెరికా ఆర్థికసహాయం నిలిపివేయబడుతుందని హంఫ్రీ హెచ్చరించినట్లు, వియ్నాం విషయమై తవమంత్రివర్గ సభ్యులెవ్వరూ బహిరంగంగా ప్రకటనలు చేయవలదని తాము ఆదేశించినట్లు అమెరికా పత్రికల్లో వెలువడినవార్తలను గురించి స్పీకర్ అడ్వెర్టిస్మెంటుగా వాటిని ఆమె నిరాకరించారు.

భారతదేశము పైనికవ్యయాన్ని తగ్గించుకోవాలని పాక్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ మాచనగా హంఫ్రీ వ్యక్తంచేశారు అని శ్రీమతి ఇందిర విన్నవించగా మన జాతీయ గౌరవ ప్రతిష్ఠలకు అనుకూలమగాని నిర్ణయాన్ని గైకొనవలసిందిగా మన నేతలెవ్వరూ బలవంతపెట్టజాలరని శ్రీమతి ఇందిరాగాంధి జవాబిచ్చారు. మరో ప్రశ్నకామె సమాధానంగా వియ్నాములో అమెరికాతిరిగి జాక్రమించి పారంభించినందుకు భారతదేశం తన ఆందోళనను ఈవరకే వ్యక్తంచేసిందన్నారు. హంఫ్రీతో జరిగిన చర్చల్లో అమెరికా కూడా వియ్నాంయుద్ధము విస్తరించరాదనీ శాంతియుత పరిష్కారం సాధింపబడాలనే కోరుతున్నట్లు తెలుపబడిందనీ సాధారణప్రజాస్వామ్య పద్ధతిని వియ్నాం ప్రజలు తమ భవిష్యత్తును తాము నిర్ణయించుకొనే అవకాశం కలగాలని అమెరికా కోరుతున్నదనీ అమెఅన్నారు.

రాజ్యసభలో కూడా ఆమె హంఫ్రీతో చర్చలపై ప్రకటనచేస్తూ భారతదేశం అభిప్రాయాలనువిదితమే కాబట్టి భారత ప్రభుత్వం అమెరికాకు మాచన లివ్వడమంటూ ఏమీలేదన్నారు.

షాద్‌నగరులో ఆర్. ఎస్. ఎస్. సభ

షాద్‌నగర్, ఫిబ్ర 23

మా షాద్‌నగర్ ప్రాంతములో 19-2-66 నాడు ఆర్-ఎస్-ఎస్- సభ జరిగినది- అధ్యక్షులుగా శ్రీసోమయ్య గారు వ్యవహరించారు. షాద్‌నగర్ ప్రజలు, ఫరూక్‌నగర్ మొగిలిగిద్ద వారు ఆ సభకు హాజరయినారు-

సిరియాలో తిరుగుబాటు

అధ్యక్షుడు- ప్రధాని, ఇతర ముఖ్యుల అరెస్టు

టెల్‌అవీవ్, ఫిబ్రవరి 23

ఇక్కడ జరిగిన తిరుగుబాటులో సిరియా అధ్యక్షులు అమిన్ ఎల్ హఫీజు ప్రధాని సాల్హా ఉద్దీన్ బితర్ ఆతని మంత్రిమండలి సభ్యులు అరెస్టు చేయబడినారు.

అధికారంలోఉన్న బాత్‌పార్టీ 'నియంతృత్వ నాయకత్వం' చేసిన ప్రకటనలో డెమాస్కస్‌లోకర్ఫ్యూ విధించనయినదని ఈ దేశపు పరిపాలకులు విమానాశ్రయాలు మూసివేయబడినవని తెలుపబడినది.

1963 మార్చిలో ప్రశాంతంగా జరిగిన సైనిక తిరుగుబాటు దరిమిలా సిరియాలో అసంతృప్తి కొనసాగుతూనే ఉన్నది. బాత్‌పార్టీ మరియు ఇతర గ్రూపులమధ్య అధికారాన్ని స్వాధీనం చేసుకొనడానికి కీచులాట సాగుతున్నది. బాత్‌పార్టీ అరబ్ ప్రజల ఐక్యతను కోరుతున్న ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్‌ను వ్యతిరేకిస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లో నియోజక వర్గాల నిర్ధారణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 23

లోకసభకూ, రాష్ట్ర శాసనసభకూ ఎన్నికలకు గాను పశ్చిమ బెంగాల్ రాష్ట్రాన్ని వివిధ నియోజకవర్గాల కింద నిర్ధారిస్తూ, నియోజక వర్గాల నిర్ధారణ సంఘం, తుది ప్రతిపాదనలను ప్రకటించింది. ఈసందర్భంలో ఆక్షేపణలనూ, సూచనలనూ కూలంకషంగా పరిశీలించినమీదటచేసిన ఈ ప్రతిపాదనలలో, పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో వివిధనియోజకవర్గాలు, వాటి విస్తీర్ణం, మొదలైనవివరాలు యివ్వబడినవి.

నియోజక వర్గాల నిర్ధారణ సంఘం చేసిన ప్రతిపాదనల ప్రకారం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రం లోక్ సభకున్న కలకుగాను, 35 పార్లమెంటరీ నియోజక వర్గాల కింద విభజింపబడుతుంది. వీటిలో 8 సీట్లు షెడ్యూల్డు కులాల అభ్యర్థులకూ, రెండుసీట్లు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకూ నిర్దేశింపబడినవి.

రాష్ట్ర శాసనసభకు ఎన్నికల విషయంలో పశ్చిమ బెంగాల్ రాష్ట్రము 280 నియోజక వర్గాల కింద విభజింపబడుతుంది. వీటిలో 66 సీట్లు షెడ్యూల్డు కులాల అభ్యర్థులకూ, 16 సీట్లు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకూ నిర్దేశింపబడినవి.

ఐక్యరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వం

అమెరికా చర్చి కౌన్సిల్ సూచన

సెంట్ లూయిస్ (మిస్సౌరీ),

ఫిబ్రవరి 23

ఐక్యరాజ్య సమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వ మీయాలని అమెరికా జాతీయ చర్చి కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది.

కమ్యూనిస్టు చైనాను గుర్తించమని అమెరికా ప్రభుత్వానికి కూడా చర్చి కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది

ఐక్యరాజ్యసమితిలో కమ్యూనిస్టు చైనాకు సభ్యత్వము ఇచ్చినంత మాత్రాన పార్శ్వాజా సభ్యత్వాన్ని రద్దు చేయనవసరములేదనికూడా ఈ సంస్థ సూచించింది.

పొరుగు రాజ్యాల యెడల చైనా దురాక్రమణ పద్ధతులను అమలు జరుపుతున్నదనీ, కమ్యూనిస్టేతర దేశాలతో సహజీవనాన్ని వ్యతిరేకిస్తున్నదనీ విమర్శించారు.

చైనా, అమెరికా దేశాల మధ్య రాజకీయపోకలమీద ఉన్న అవరోధాలను తొలగించాలని కూడా చర్చి కౌన్సిల్ సూచించింది.

×....

ఆంధ్ర హైకోర్టు సంపాదకుని అర్జీ త్రోసివేత

కొత్తఢిల్లీ, ఫిబ్రవరి 23

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పుపై అపీలు చేసుకొనుటకు అనుమతించమని ఆంధ్ర హెరాల్డు పత్రికా సంపాదకులు శ్రీ రమణారావు పెట్టుకొన్న అర్జీని సుప్రీంకోర్టు త్రోసివుచ్చింది.

హైకోర్టు పైనిందల చేస్తూ వ్యాసం వ్రాసి, ఆంధ్ర హెరాల్డులో ప్రచురించిన నేరానికి ఆంధ్ర హైకోర్టు వారికి వెయ్యిరూపాయలు జరిమానావిధించి ఖర్చుల కింద రూ. 500లు చెల్లించమని ఆదేశించింది.

గ్రామాల్లో పరిశ్రమలు స్థాపించే వారికి ప్రభుత్వ ప్రోత్సాహం

డా॥ చెన్నారెడ్డి హామీ

నల్గొండ, ఫిబ్ర 23

ఆర్థిక-పరిశ్రమల మంత్రి డా॥ ఎం. చెన్నారెడ్డి మొన్న ఇక్కడ ముంగోడులో వంశాయత్ సమితి కార్యాలయ భవనాలకు ప్రారంభోత్సవము చేశారు. ఆ సందర్భంలో వారు ప్రసంగిస్తూ ఆర్థిక స్థోమత వున్నవాళ్లు తమ గ్రామాల్లో పరిశ్రమలను స్థాపించి అభివృద్ధి పర్చడానికి ప్రయత్నిస్తే ప్రభుత్వం వారికి స్థలం సేకరించే విషయంలో విద్యుచ్ఛక్తి సదుపాయాలను కలిగించడంలో సహాయపడ గలదని హామీ ఇచ్చారు.

ఈ ఉత్సవానికి జిల్లా కలెక్టర్ శ్రీ వైకుంఠనారాయణమూర్తి అధ్యక్షత వహించారు.

+

పరిమిత సైనిక శిక్షణ- జాతీయ సర్వీసు పథకాలు

కేంద్రం పరిశీలనకు సిద్ధపరచబడ్డాయట

న్యూఢిల్లీ, ఫిబ్ర 23

సైనిక వ్యవహారాల కమిటీలో పరిశీలనకుగాను కేంద్రప్రభుత్వం పరిమిత సైనికశిక్షణ-జాతీయసర్వీసు పథకాన్ని తయారుచేసినట్లు రాజ్య సభలో రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ ఎ. ఎం. థామస్ తెలిపారు.

ఈపరిమిత సైనికశిక్షణ ప్రకారము ప్రతియేటా సైనికాధికారుల శిక్షణ పాఠశాలలో 6నెలలశిక్షణ, శాశ్వాశిక కమిషన్‌పై సైనిక యూనిట్లలో 18నెలల సర్వీసునిమిత్తం 2వేలమందిని ఎన్నుకోడానికి 10వేల మంది గ్రాడ్యుయేట్లు పరిశీలింపబడుతారు. 80 సంవత్సరాలకుకూడుతున్న కైవారుసైన్యము కొరకు అవసరాన్నిబట్టి పని చేసేందుకు రిజర్వులో ఉంచబడుతారు

హయ్యరు సెకండరీ పాఠశాలలలో చదివే విద్యార్థులకు 8 నెలలు సైనిక శిక్షణఇచ్చి రోడ్లు ఇతర రక్షణ నిర్మాణాలకై ఏడాదిపాటుఅగ్రస్థావరాల్లో పనిచేసేట్లుకూడా ఒక జాతీయ సర్వీసు పథకము ఆలోచించబడుతున్నది- దీనితోపాటు ఎన్. సి. సి. కూడా ఉంటుంది

అయితే ఇంకా ఈపథకాలపై నిర్ణయమేమీ గైకొనబడలేదు. ఖర్చు అంచనాకూడా తెలుపబడలేదు.

--

నేషనల్ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్

సంపంగికప్ పైనమోగుతోంది

కర్నూలు, ఫిబ్రవరి 23

పైనమోరు జట్టు 3-2 గోలుల తేడాతో సర్వీసెస్ జట్టుపై ఓడించి నేషనల్ ఫుట్‌బాల్ టోర్నమెంటులో మూడవ స్థానానికి లభించే సంపంగి కప్పును చేజిక్కించుకొంది. ఈ మ్యాచ్ ఇక్కడ లాల్ బహదూర్ స్టేడియంలో జరిగింది- మైసూరు జట్టులోని ప్రసాదే తన జట్టు గెలుచుకోవడానికి అవసరమైన మూడవ గోలుచేశాడు- ఆట ముగిసే సమయానికి రెండు జట్లూ తెరిరెండు గోలుచేయడంతో ఆట డ్రా అయ్యే పరిస్థితి ఏర్పడింది- అప్పుడు తెహరీ పదిహేను నిముషాలసేపు ఇంకా ఆటను పొడిగించారు- పొడిగించిన టైములో మొదటి నిముషములోనే ప్రసాద్ ఈ గోలు సాధించి తమ జట్టు విజయానికి తోడ్పడ్డాడు-

బెంగాల్ కూ ఆంధ్రకూ మధ్యజరిగే ఫైనల్ పోటీ సోమవారం జరుగుతుంది-

... ---

సౌత్ ఇండియా టెన్నిస్ ఛాంపియన్‌షిప్

మద్రాస్, ఫిబ్రవరి 23

హిందూదేశపు టెనిస్‌కప్ ఆటగాడు రమేశ్ వెంకటేశన్ నిక్ కలాగపోలస్ (గ్రీస్)ను 6-1, 6-2 సెట్లలో ఓడించి సౌత్ ఇండియా టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకొన్నాడు గ్రీస్ ఆటగాడు తన ఆటను ప్రదర్శించలేకపోయాడు- రెండు సెట్లలోనూ ఇతడు అనేక పొరపాట్లుచేశాడు-

రమేశ్ వెంకటేశన్, కలాగపోలస్ ఇరువురుకలిసి విలోన్ ఆటగాళ్లు జి-యస్- పెరేరా, పి- యస్- కుమార్‌లను 6-3, 6-1 సెట్లలో డబుల్స్ ఫైనల్‌లో ఓడించారు-

నాగాలాండులో శాంతికి రాష్ట్రప్రభుత్వ కృషి

రాష్ట్ర శాసన సభలో గవర్నరు వివరణ

కొహిమా, ఫిబ్ర 23

ఉపశాఖనుచిత్రాలను గ్రహించగలిగిన వారికి సంతృప్తిగా ఉండేరీతిని నాగాలాండులో శాంతి నెలకొల్పుటకు తగిన విధానాలను తాము అవలంబిస్తామని నాగాలాండు గవర్నరు శ్రీ విష్ణుసహాయ్ ఆ రాష్ట్ర శాసన సభలో చెప్పారు.

శాసన సభ బడ్జెట్ సమావేశానికి ప్రారంభోత్సవం జరుపుతూ గవర్నరు శాంత్వీకరణ భంగపరచబడుతున్నందుకు తమ ఆందోళనను వ్యక్తము చేశారు. రాజకీయ సమస్యా పరిష్కారానికి శాంతి సంధుమూ, రాష్ట్రప్రభుత్వమూ నిర్విరామంగా కృషిచేస్తున్నా రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికీ సంతృప్తికరమైన పరిష్కార మార్గం కనుపించలేదన్నారు.

+

"జ్యోతిర్మయి" వార్షికోత్సవం

మహబూబ్‌నగరం, ఫిబ్ర 23

మహబూబ్‌నగరం జిల్లా సాంస్కృతిక సమితి జ్యోతిర్మయి ప్రథమవార్షికోత్సవం ఈనెల 17వ తేదీన వనపర్తిలో జరిగింది. న్యాయశాస్త్రమాతృమణి శ్రీ పి. వి నరసింహారావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి, శ్రీ ముకురాలరామారెడ్డి, శ్రీ ఇరివెంటికృష్ణమూర్తి, శ్రీ దివాకర్ల వెంకటావధాని ఉపన్యసించారు.

సమితి ప్రదర్శించిన మహబూబు నగర మండలి కవుల కవితా సంకలనం "జ్యోతిర్మయి" ని ఆవిష్కరిస్తూ అధ్యక్షులు శ్రీ పి. వి. నరసింహారావు జిల్లా కవుల రచనలను సమీకరించి వెలుగులోనికి తెచ్చిన సమితి నిర్వాహకుల కృషిని అభినందించారు. రచయితలు ఉన్నత ప్రమాణాలతో రచనలుచేయాలని ఉద్బోధించారు. రాష్ట్రములోని పుణ్యక్షేత్రాల చరిత్రను సేకరించి పంపించిన వారికి పారితోషికం ఇచ్చి ఆ వివరాలను ప్రచురించటానికి ప్రభుత్వం తలపెట్టినట్లు కూడా వారు ప్రకటించారు. మహబూబునగర మండలంలోని పుణ్యస్థలాల చరిత్రను సేకరించటానికి "జ్యోతిర్మయి" నిర్వాహకులు పూనుకోవడం ముదావహమని వారు పేర్కొన్నారు.

సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. వి. రామారావు కవితా సంకలనాన్ని సభ్యులకు పరిచయం చేశారు. కార్యదర్శి శ్రీ సి మహదేవ్ సమితి నిర్వహించిన కార్యక్రమాలను సభకు నివేదించారు. అధ్యక్షులు శ్రీ వీరభద్రయ్య సమితి తలపెట్టిన కార్యక్రమాలను వివరించారు.

శ్రీ కప్పగంతుల లక్ష్మణశాస్త్రి గారు ప్రసంగిస్తూ "శబ్ద బ్రహ్మము"ను గురించి వివరించారు. శ్రీ ముకురాల "సత్యదర్శనము చేయడమే కవుల పరమార్థమని"ఉద్గరించారు శ్రీ ఇరివెంటి "శబ్ద, భావములు" మధ్యగల సంబంధాన్ని వివరించారు డా॥ దివాకర్ల తమ ప్రసంగములో శ్రీ కృష్ణదేవరాయల కవితా వైదుష్యాన్ని ప్రస్తుతించారు శ్రీ యస్-వి-రామారావు వందన సమర్పణ అనంతరము జాతీయ గీతంతో సభ ముగిసింది.

18వ తేదీ ఉదయం రచయితల సమావేశం జరిగింది- సమావేశాధ్యక్షత వహించిన శ్రీ ఇరివెంటి కృష్ణమూర్తి కవులు కేవలము కల్పనాత్మక సాహిత్యమేకాక, శాస్త్రీయ సంబంధమైన రచనలు చేయవలసిన ఆవశ్యకతను విపులీకరించారు. పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. రామిరెడ్డి ప్రసంగిస్తూ శాస్త్ర గ్రంథాలను అనువదించేప్పుడు గ్రంథకర్తలుచేస్తున్న పొరపాట్లను వివరిస్తూ సిద్ధమవుతున్న సాంకేతిక పదజాలం ప్రచారంలోకి వస్తుందని వాక్రుచ్చారు శ్రీ ముత్యాల్ రెడ్డిగారు తమ ఉపన్యాసంలో యువ రచయితలు ఉత్తమ సాహిత్య సృష్టికి పూనుకోవాలని ప్రబోధించారు. శ్రీ కప్పగంతుల మాట్లాడుతూ భారతీయ భాషలన్నిటికీ సరిపోయే సాంకేతిక పదాలను సృష్టించుకోవాలనీ, ఆయా రంగాలలో నిష్ణాతులైన వారిచేత నిర్దుష్టమైన శాస్త్ర గ్రంథాలను ప్రకటించడానికి "జ్యోతిర్మయి" పూనుకోవాలనీ అన్నారు. అనంతరం కవుల కావ్యగానం జరిగింది. శ్రీ కప్పగంతుల శ్రీ ముకురాల, శ్రీ ఇరివెంటి, శ్రీ చౌడూరి గోపాలరావు ప్రభృతులు పాల్గొన్నారు.

—

పంటలకు నష్టము

హైదరాబాద్, ఫిబ్రవరి 23

గుల్బర్గా జిల్లాకు చెందిన చేడం తాలూకాలో ఈ మధ్య వడగండ్ల వర్షము కురిసి పంటలు చాల నష్టపడిపోయినవి. అట్టి వడగండ్ల బరువు రెండు కిలోల వరకున్నాయని తెలుస్తున్నది. పంటలు చాలా నష్టపోయినవి. చేడం గంజు దుకాణములో వర్షమువల్ల వందలకొలది బస్తాల ధాన్యము తడిసి నష్టమై పోయినది.

కుక్కలతో కాస్మోస్ ఉపగ్రహ ప్రయోగం

మాస్కో, ఫిబ్రవరి 23

జీవశాస్త్ర పరిశోధనా సంకల్పంతో సోవియట్ శాస్త్రవేత్తలు నిన్న రెండు కుక్కలను అంతరిక్ష నౌకలో రోదసిలోనికి పంపారు. ఈ కుక్కలలో ఒకదానికి "చబ్లీ" అని, మరొకదానికి "ఉగ్లి యోక్" అనీ పేరు పెట్టారు-

రష్యా వదునగా రోదసిలోనికి పంపుతున్న కాస్మోస్ ఉపగ్రహాలలో ఇది 110 వది కాస్మోస్ ఉపగ్రహాలలో ప్రాణులను పంపటం ఇదే ప్రథమం. ఇది 96.8 నిమిషాల కొకసారి భూమిని చుట్టి వస్తున్నది; ఈ ఉపగ్రహం భూమికి అతిదూరంగా ఉన్నప్పుడు 561 మైళ్ళ దూరంలోను, అతి సమీపంగా వున్నప్పుడు 116 మైళ్ళ దూరంలోనూ ఉంటుంది -

ఈ ఉపగ్రహంలో రేడియో ట్రాన్సిస్టరు కూడా ఉంచారు-

కరీంనగర్ జిల్లా సంగీత నాటకోత్సవాలు

కరీంనగర్, ఫిబ్ర 23

ప్రణాళిక లేకరక్షణలు ప్రధానాంశముగా చేసుకుని కరీంనగర్ జిల్లా సంగీత నాటకోత్సవాలు 17,18,19 తేదీలలో జరిగాయి.

జిల్లాలోని జిల్లాపరిషత్ విద్యాలయాల విద్యార్థులు నాటకాలు ప్రదర్శించారు; బుర్రకథలు చెప్పారు ధర్మపూర్ హైస్కూలు విద్యార్థులు దేశం కోసము అనే నాటకాన్ని హవస్‌బాద్ హైస్కూలు విద్యార్థులు కొత్తకట్టడ నాటకాన్ని, పెద్దపల్లి విద్యార్థులు సింహగడ దక్కింది, సింహంపోయింది నాటకాన్ని ప్రదర్శించారు.

శాంతిసమర విజయంఅన్న బుర్రకథను వేములవాడ హైస్కూలు విద్యార్థులు తైజవాన్, తైకిసాన్ అన్న బుర్రకథను పెద్దపల్లి విద్యార్థులు చెప్పారు.

పెద్దపల్లి జిల్లాపరిషత్ హైస్కూల్ విద్యార్థులకు ప్రథమ బహుమతి హవస్‌బాద్ హైస్కూలు విద్యార్థులకు ద్వితీయ బహుమతి లభించాయి.

ఉత్తమ ఆర్గనైజర్ బహుమతి ధర్మపురికి, ఉత్తమ రచనకు బహుమతి పెద్దపల్లి, ఉత్తమ గాయక బహుమతి వేములవాడకు లభించాయి.

కుమార్ పెంటయ్యకు, కుమారి పద్మకూ ఉత్తమనటనకు బహుమతులు లభించాయి.

ఈ ఉత్సవంలో 14 హైస్కూళ్ళ విద్యార్థులు పాల్గొన్నారు.

....

సోవియట్ సైనిక శక్తిని పెంచాలని రక్షణమంత్రి హెచ్చరిక

మాస్కో, ఫిబ్ర 23

సోవియట్ రక్షణ మంత్రి మాలినొవిస్కీ రష్యా సైనిక దినోత్సవ సందేశాన్నిచ్చారు.

అమెరికా-చైనాలతో సాగిస్తున్న దురాక్రమణ చర్యలను తిప్పికొట్టడము దురాక్రమణ చర్యలను తిప్పికొట్టడము చేస్తున్నందున సోవియట్ తన రక్షణాపాటవాన్ని పెంపొందించుకోవాలని మాలినొవిస్కీ అన్నారు.

అమెరికా వియత్నాంలోనూ, ఇతర ప్రాంతాలలోనూ సాగిస్తున్న దురాక్రమణ చర్యలు ప్రపంచ శాంతి ప్రమాదకరంగా తయారయినాయని వీరన్నారు.

సోషలిస్టు రాజ్యాల రక్షణ శక్తిని పెంపొందించి దురాక్రమణ శక్తులను ఓడించుటకు సోవియట్ కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కృషి చేస్తుందనిరక్షణ మంత్రి ప్రకటించారు.

....

భారత ఆహార పరిస్థితిపై విదేశాల్లో ప్రచారం

జాతిగౌరవానికి భంగకరమని శ్రీ హరేకృష్ణమేహతాబ్ విమర్శ

భువనేశ్వర్, ఫిబ్ర 23

ప్రస్తుత ఆహార క్లిష్టపరిస్థితికి విదేశాలలో ఇస్తున్న "ప్రచారాన్ని" శ్రీ హరేకృష్ణమేహతాబ్ విమర్శించారు.

ఒరిస్సా వ్యవసాయసాంకేతిక విశ్వవిద్యాలయానికి చెందిన వెటర్నరీ కాలేజీ విద్యార్థుల సభలో ప్రసంగిస్తూ విదేశాలలో చిత్రింపబడి తున్నంత తీవ్రముగా దేశంలో ఆహార పరిస్థితిలేదని శ్రీ మేహతాబ్ అన్నారు- రాజకీయ స్వార్థంధృష్ట్యా జరుగుతున్న ప్రచారమని ఖండించారు-

విదేశాలలో జరుగుతున్న ప్రచారం చూస్తే చిన్నపిల్లలతోసహా అందరూ సహాయం చేయకపోతే కోట్లకొలది భారతీయులు తిండిలేక చనిపోతారన్నట్లున్నదనిఇదిజాతిగౌరవానికిభంగకరమైనదని స్వయం సమృద్ధి సాధనా లక్ష్యాన్ని దెబ్బతీస్తుందని శ్రీ మేహతాబ్ విమర్శించారు-

అగ్ని ప్రమాదంలో 200 పూరి ఇండ్ల నాశనం

హైదరాబాద్, ఫిబ్ర 23

తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి సమీప గ్రామం వారాయణపురంలోని 200 పూరి ఇండ్లు తగులబడిపోయాయి ఇందువల్ల యాభై వేల రూపాయల సొమ్ము నష్టపడి ఉండవచ్చని తెలియవచ్చింది- ప్రాణనష్టం మాత్రంలేదు-

ఒక ఇల్లాలు పొయ్యిలో నిప్పు ఆర్పకుండా బైటకు వెళ్ళిందని, ముందు ఆ యిల్లాలు ఇల్లు తగలబడి, అది పరిసర గృహాలకు వ్యాపించినదని భావించబడుతున్నది- నీరు అందుబాటులో లేకపోవటం చేత మంటలను త్వరగా ఆర్పటం సాధ్యం కాలేదు-

—×

ధర్మవరంలో హత్య

హైదరాబాదు, ఫిబ్ర 23

పన్నెండుమంది గొడ్డళ్లు, పారలూ, ఇతర మారణాయుధాలుపూని గుంటూరుజిల్లా ధర్మవరం గ్రామములో ఈనెల 20వ తేదీన ఆరుగురిపై దాడి చేశారు.

ఇందువల్ల కోటయ్య అనునతడు సంఘటన జరిగిన ప్రదేశంలోనే చనిపోయాడు. ఒకరికితీవ్రంగా గాయాలు తగిలాయి.

మల్లయ్య, కోటయ్య మరి నలుగురితో ధర్మవరంలో నడ్డలు కొనుక్కుని స్యామవూరం పోతున్నారు. ఈ అదను కనిపెట్టి పన్నెండు మంది వీరిమీద దాడిచేశారనీ నలుగురు పారిపోగా మిగిలిన ఇద్దరిలో ఒకరు చనిపోయారనీ, రెండవ వారికి తీవ్రంగా గాయాలు తగిలాయనీ పోలీసువర్గాల వల్ల తెలియవచ్చింది.

.....

మార్చిమాసానికి అన్ని నగరాలలోనూ రేషనింగ్

రాష్ట్రాలకు సూచించినట్లు కేంద్ర ఆహార శాఖ ఉపమంత్రి వెల్లడి

క

వాల్కాట్ ప్రభృతులకు బెయిలు నిరాకరణ

బొంబాయి, ఫిబ్రవరి 23

గడియారాలు, బంగారం దొంగతనముగా చేరవేస్తూ రహస్యవ్యాపారం కానిస్తున్న విదేశస్థులు జే ని యల్ హెచ్. వాల్కాట్, జె.సి. డోంబీలకు బెయిలు తిరిగి నిరాకరించబడింది. వారితోపాటు అరెస్టుచేయబడిన మరో 7 గురికికూడా బెయిలు నిరాకరించారు.

వీరంతా మార్చి 8 వరకూ పోలీసు కస్టడీలోనే ఉంటారు.

హైదరాబాద్-ఎ

శుక్రవారం ఫిబ్రవరి 25

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం. 6-40 అం॥వా, 6-45 భక్తిరంజని, 6-55

నాల్గో పరిశ్రమకు 260 లక్షల టన్నుల సిమెంటు

ప్రయివేటు కర్మాగారాలు ఉత్పత్తి చేయగలవని శ్రీ సంజీవయ్య ఆశాభావము

హైదరాబాదు, ఫిబ్రవరి 23

సిమెంటు పరిశ్రమ విషయములో ప్రభుత్వ విధానం మారిన దృష్ట్యా ప్రయివేటు సిమెంటు ఉత్పత్తిదారులు నాల్గో ప్రణాళిక చివరికి దేశములో 260 లక్షలటన్నుల సిమెంటును ఉత్పత్తి చేయగలరనే విశ్వాసము తనకుందని కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య ఆశాభావాన్ని వ్యక్తముచేశారు.

పత్రికా విలేఖరులతో శ్రీ సంజీవయ్య ముచ్చటిస్తూ ప్రస్తుతం దేశములో సిమెంటు ఉత్పత్తి 110 లక్షల టన్నులుపుందని వచ్చేసంవత్సరంనాటికి ఉత్పత్తి 120.30 లక్షల టన్నులకు పెరుగుతుందని చెప్పారు.

మొత్తం 260 లక్షల టన్నుల సిమెంటు ఉత్పత్తికిగాను ప్రయివేటు రంగములో నూతన సిమెంటు కర్మాగారాలను నెలకొల్పడం జరుగగలదని, పరిశ్రమ కూడా కొత్త సిమెంటు ఫ్యాక్టరీలను నిర్మించగలదని కేంద్ర మంత్రి చెప్పడించారు.

ప్రయివేటు రంగములో ఆ కర్మాగారాలు నెలకొల్పడం జరగకపోతే ప్రభుత్వ సిమెంటు కార్పొరేషన్ స్వయముగా నూతన సిమెంటు ఫ్యాక్టరీలను నెలకొల్పగలదని ఆయన చెప్పారు.

ఈ కర్మాగారాల స్థాపనకు కార్పొరేషన్ దేశం మొత్తములో సర్వే చేయిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌లోని రేడిగుంటవద్ద ఒకసిమెంటుకర్మాగారాన్ని నెలకొల్పాలని నిర్ణయం జరిగిందని, ప్రయివేటు కర్మాగారాలను నెలకొల్పడానికి యింతకుపూర్వం జారీ చేయబడిన లైసెన్సులను కార్పొరేషన్ పునఃపరిశీలించగలదని ఆయన వివరించారు.

నిన్న కేంద్ర మంత్రులు శ్రీ డి సంజీవయ్య, శ్రీ కొత్త రఘురామయ్య హైదరాబాదుకు వచ్చారు. వారికి ఇక్కడ శాసనసభ్యులు, కార్యకర్తలు, కాంగ్రెసు సభ్యులు చాలామంది ఘనస్వాగత మిచ్చారు. తరువాత వారిరువురు విజయవాడకు బయలుదేరి వెళ్ళారు.

అధిక పన్నుల వ్యతిరేక దినోత్సవ సభలు

హైదరాబాదు, ఫిబ్రవరి 23

స్వతంత్రపార్టీవారి పిలుపుమేరకు అధికపన్నుల వ్యతిరేకదినము రాష్ట్రవ్యాప్తంగా జరపబడింది.

ఈసందర్భంలో శాసనసభ్యులు శ్రీ వందేమాతరం రామచంద్రరావు అధ్యక్షతన నగరంలో బహిరంగసభ జరిగింది. ఈసభలో శ్రీయుతులు రామచంద్రరావు దేశపాండే, రాజగోపాల నాయుడు, స్వతంత్రపార్టీ ఆంధ్రశాఖ కార్యదర్శి శ్రీహనుమంతరావు తదితరులు ప్రభుత్వ అధిక పన్నుల విధానాన్ని విమర్శిస్తూ ప్రసంగించారు.

శ్రీ యాదగిరి లక్ష్మీ నృసింహ స్వామి ఉత్సవాలు

27 నుండి మార్చి 4 వరకు

సాహిత్య సంగీత సభలు

(మా విలేఖరి)

యాదగిరి దేవస్థానం, ఫిబ్రవరి 23

భువనగిరి తాలూకాలోని యాదగిరి క్షేత్రమునందు నిన్నరాత్రి స్వస్తి వాచనము జరిపి శ్రీ లక్ష్మీనృసింహ స్వామి జాగింది బ్రహ్మోత్సవములకు "అంకురార్పణ" ప్రారంభమై, 28 వ తేదీన భేరిపూజ దేవతాహ్వానము, హోమము జరుగుతుంది. 24 వ తేదీన హవనము బలిహరణముల తర్వాత సాయంత్రం "శేషవాహనసేవ ఉత్సవము" 25 వ తేదీ నిత్యవిధి హోమ, బలిహరణల తర్వాత సాయంత్రము "హంసవాహనసేవ". 26 వ తేదీన "పొన్నవాహనసేవ". 27 వ తేదీన "సింహవాహనసేవ". 28 వ తేదీన నిత్యవిధిహోమ, బలిహరణాల అనంతరము "అశ్వవాహనసేవ". తర్వాత వేలాది భక్తులు జయజయ నినాదాలు చేస్తూండగా స్వామివారు ఒకవైపు-మరొకవైపు లక్ష్మీ అమ్మవారు ప్రత్యేకముగా ఏర్పాటుచేసిన సభామండపంలో "వర-కన్యావరణముల" కార్యక్రమము చాలా ఆహ్లాదంగా జరుగుతాయి.

1-3-66 ఉదయం హోమము బలిహరణం తర్వాత "వెండి గరుడసేవ" రాత్రి హవనము, బలిహరణ తర్వాత గజవాహనారూఢులై కళ్యాణ మండపానికి శ్రీ లక్ష్మీదేవితోసహా ఊరేగింపుగా వేంచేస్తారు. రాత్రి 9 గంటలకు శ్రీ లక్ష్మీసమేత వరనృసింహస్వామి వారికి వేలాది భక్తజనము తిలకించగా యథావిధిగా కళ్యాణోత్సవము జరుగుతుంది.

2-3-66 నిత్యవిధి కార్యక్రమాల అనంతరం సాయంత్రం 8 గంటలనుండి "విమాన రథోత్సవము" జరుగుతుంది. ఈ రథోత్సవమును తిలకించటానికి దాదాపు 2 లక్షల మంది భక్తులు కొండపైకి వస్తారు.

3-3-66 హోమము- పూర్ణాహుతి, చక్రతీర్థసేవ జరుగుతాయి-రాత్రికి దోపు ఉత్సవము- శ్రీ పుష్పయాగము, డోలోత్సవము.

4-3-66 న శ్రీ స్వామివారికి శతఘటాభిషేక ఉత్సవము జరుపటంతో బ్రహ్మోత్సవాలు పరిసమాప్తి చెందుతాయి.

ఈ బ్రహ్మోత్సవాల సందర్భాన్ని పురస్కరించుకొని ధార్మిక, సాహిత్య సంగీత మహాసభలు 27-2-66 నుండి 4-3-66 వ తేదీ వరకు జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ నలుమూలలనుండి సుప్రసిద్ధ పండితులు-సంగీత విద్వాంసులు, ఈ మహాసభలకు ఆహ్వానింపబడినారు. సంగీత కచేరీలు, ఉపన్యాసాలు- కవి సమ్మేళనం- హరికథలు, బుర్రకథలు- నాటకాలు- వివిధ వాద్యాల మేళవింపు కార్యక్రమాలు భక్తులకు ఎంతో ఆనందాన్ని చేకూర్చుతాయి. శ్రీపుట్టపర్తి నారాయణాచార్యులు- ప్రముఖ సినిమారచయిత శ్రీ సముద్రాల రాఘవాచార్యులు (మద్రాస్), శ్రీ యం. రామచంద్ర అప్పారావు (మద్రాస్) రాష్ట్రమంత్రులు శ్రీయుతులు నూకల రామచంద్రారెడ్డి, డా॥ యం. చెన్నారెడ్డి, పి. వి. నర్సింహారావు, తోట రామస్వామి, బి. వి గురుమూర్తి, రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టర్ టి. రామచంద్రరావు, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సెక్రెటరీ టి. ఆర్. వరదాచారి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, కె. ఎస్. జంతరామన్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ జనరల్ మేనేజర్ పి సీతాపతిరావు, పోస్టుమాస్టర్ జనరల్ స్వామిబాబ్గీ, ఆంధ్రప్రదేశ్ ఖాదీ బోర్డు చైర్మన్ అవగాని భగవంతరావు ప్రభృతులు ఈ ఉత్సవాలలో పాల్గొననున్నారు.

మహిళా కళాశాల వార్షికోత్సవాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 23

ఉస్మానియా విశ్వవిద్యాలయ మహిళా కళాశాల వార్షికోత్సవాలు నిన్న జరిగాయి. ఈసందర్భంలో జరిగిన సభకు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులు డా॥ జి. యస్. రెడ్డి అధ్యక్షత వహించారు.

కళాశాల ప్రిన్సిపాలు డా॥ శ్రీదేవి సదస్సుల నాహ్వానిస్తూ ప్రసంగించారు. విద్యార్థినీ యూనియన్ కార్యదర్శి కుమారి శైలదేవి రామాచార్ యూనియన్ రిపోర్టు చదివారు.

తమ కళాశాలలో హోంసైన్సు లలిత కళలశాఖలను కూడా ప్రారంభించాలని విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షులకు ప్రిన్సిపాల్ డా॥ శ్రీదేవి విజ్ఞప్తి చేశారు.

ఈవిజ్ఞాపనకు మంత్రులు నాకే పదజాలాన్ని అరువు దెచ్చుకొంటున్నామంటూ డా॥ రెడ్డి తమ సమాధాన సందర్భంలో చెబుతూ, ప్రిన్సిపాలు విజ్ఞప్తిని గూర్చి ఆలోచిస్తానన్నారు.

వివిధ పోటీలలో నెగ్గినవారికి డా॥ రెడ్డి బహుమతులు పంచారు. వైజ్ఞానిక ప్రదర్శనంతో ఉత్సవం ముగిసింది.

గాంధీ మెడికల్ కాలేజీ భవనాల అభివృద్ధికి బడ్జెట్‌లో కేటాయింపు

హైదరాబాద్, ఫిబ్రవరి 23

గాంధీ మెడికల్ కాలేజీ భవనాల అభివృద్ధికి రెండు లక్షల రూపాయలు 1966-67 బడ్జెట్‌లో కేటాయించబడ్డాయి.

గాంధీ హాస్పిటలు భవన విస్తరణకు లక్షరూపాయలు, రేడియం ఇన్‌స్టిట్యూట్ అభివృద్ధికి ఇరవై వేలూ, ఆయుర్వేద, యూనాని ఫార్మసీల అభివృద్ధికి రు. 1,80బు కేటాయించబడ్డాయి.

ముఖ్యమంత్రికి, ఇతరమంత్రులకూ భవనాలు పదిలక్షల ఖర్చుతో నిర్మించాలన్న నిర్ణయానుసారం ఈ సంవత్సరానికి 8.62 లక్షల రూపాయలు కేటాయించబడింది. ఉద్యోగుల నివాసవసతి ఏర్పాటుకుగాను బేగంపేటలో స్థలం సేకరించుటకు 5 లక్షల రూపాయలు కేటాయించారు.

ప్రకటన

నాక్లయింట్ శ్రీమతి టంగుటూరి నాయకమ్మ (లొడిలే ఆలిషాఖిక్ వాస్తవ్యురాలు) డబీర్‌పుర, లొడిలే ఆలిషాఖిక్‌లోగల 22-2-155/156 నెం. గల పెంకుటిల్లును శ్రీముద్దగౌని శంకరయ్య (నిజామాబాదు నివాసి) శ్రీమతి ముద్దగౌని భూలక్ష్మమ్మ మరియు ఆమె కుమారుల (భోలక్‌పూర్, హైదరాబాదులు) వద్దనుండి ఖరీదుచేయుటకు అంగీకరించి బయానా యిచ్చియున్నారు.

కనుక పైనెంబరుగల ఇంటిపైన ఎవరికైన యెట్టి హక్కు యాజమాన్యము, అధికారములుగలవేని తమ హక్కు డస్తావేజులతోసహా యీ ప్రకటన వెలువడిన వారము రోజులలోపల యీ దిగువ వారికి తమ ఆక్షేపణను తెలియపరచవలెను. ఏమ్మట యిల్లు రిజిస్ట్రేషన్ చేయించబడును. గడువు దాటిన తరువాత వచ్చే ఆక్షేపణలు చెల్లనేరవు.

ఇట్లు,

బి. పాపయ్య పర్వా

అడ్వొకేటు,

ఇం, నెం. 8-2-40, నింబోలిఅడ్డా,

హైదరాబాద్, (ఫోన్: 46965)

19వ వారం

శ్రావ్యమైన సంగీతంతో వినోదాన్నిచ్చే ఉత్తమ చిత్రం

ఎన్. ఎస్. నిప్పీ వారి

గుమ్మమ్

(ఈస్టుమన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)



దర్శకత్వం: రాజానవాతే

సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

ప్రకాష్ గుల్బర్గా | అమర్ చాయా జాల్నా

శారద-వాంబేడ్

— విజయ రిలీజ్

నేడే చూడండి

కమల్ హైదరాబాద్ | **రాజేశ్వర్** సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్ అనిల్ ప్రకాష్ ఎంటర్ ప్రైజెస్

-విడుదల పవయుగ

సెంట్రల్ రైల్వే

నెం. ఎస్‌సిఎల్.158/జి/4 తేది: 16-2-66

విద్యుత్ పనుల టెండర్ నోటీస్

దిగువ సుదాహరించిన పనికి సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (విద్యుత్)చే సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 23-2-66 మధ్యాహ్నం 1-00 గం. వరకు తీసుకొని అదేరోజు సా॥ 3-00 గం. కు తెరవబడును.

వివరములు	టెండర్ నెం.	ధరావతు పైకం
మౌలాలీవద్ద మల్టిస్టోరైడ్ క్వార్టర్స్ ఆర్ బి టైప్ I 16 యూనిట్లు ప్రతిది 16 బ్లాకులు, మల్టిస్టోరైడ్ క్వార్టర్స్ ఆర్ బి టైప్ II 8 యూనిట్లు ప్రతిది 25 బ్లాకులు, మల్టిస్టోరైడ్ క్వార్టర్స్ ఆర్ బి టైప్ III 4 యూనిట్లు ప్రతిది 28 బ్లాకులకు విద్యుదీకరణ.	SC/L/T/6/ZSQ38	రు. 4400/-

టెండర్ డాక్యుమెంట్లు ప్రతికి రు. 5/- (పోస్టల్ ఛార్జీలతోసహా) నగదు లేక మనియార్డరుద్వారా (బాకీను యివ్వబడదు) చెల్లించి డివిజనల్ సూపరింటెండెంట్ (విద్యుత్) సెంట్రల్ రైల్వే సికింద్రాబాద్ నుండి 26-3-66 మధ్యాహ్నం 1 గం. వరకు పొందవచ్చును.

నేడే చూడండి!

'ఆంధ్ర తేజము తేజరిల్లిన తెలుగు బిడ్డల వీరగాథ'

సంగీతం: ఎస్. రాజేశ్వరరావు

ప్యాలెస్ హైదరాబాద్ | **అంజలి** సికింద్రాబాద్

ఆటలసమయాలు:

2-15, 6 00, 9-30 | 10-30, 2-15, 6-00, 9-30

ఈ రోజు, అంజలి - సికింద్రాబాద్‌లో 4 ఆటలు:

(PIONEER) —ఉపా రిలీజ్

100వ సంయుక్తరోజు!

మహాభారతంనుండి గైకొన్న మహత్తర పౌరాణిక చిత్రగాథ.

ప్రభాత్ (హైదరాబాద్) | **ప్యారడైజ్** (సికింద్రాబాద్)

ప్రతిరోజు 3 ఆటలు: 1-45, 5-45, 9-30.

రామా (వరంగల్) | ఆలోక్ (నిజామాబాద్) | శ్రీ వెంకటలక్ష్మి (ఖమ్మం)

శ్రీ కిష్ణమహాల్ - నాగార్జునసాగర్

-ఎస్. ఎస్. వి. పి. రిలీజ్



సర్వే ప్రకటన

హైదరాబాద్ కార్పొరేషన్‌లోని, కంటికల్, కాంచన్‌బాగు అంజుదౌలా, రోషన్ దౌలా, సుల్తాన్‌వల్వ, కొత్తపేట, ముబారక్ మహల్, సుల్తాన్ బాగ్ మరియు తోటగూడ గ్రామములలో సరిహద్దుల చట్టము వసువరించి, డిటేయిల్డు టవును సర్వేపద్ధతిని, సర్వేజరుగుచున్నది. గావున పురవాసులు తమ భూములయొక్క సరిహద్దులు చూపించియు, కొలతల నిమిత్తము గృహ ప్రాంగణముల ప్రవేశించుట కనుమతించియు, సర్వేసిబ్బందితో సహకరించ ప్రార్థింపబడుచున్నారు.

డి. వెంకటరావు

ఆఫీసర్ ఇన్‌ఛార్జి, టవును సర్వే ఆఫీసు,
4-1-1234 బొగ్గులకుంట, హైదరాబాద్.

పెండ్లికన్న ముందు - పెండ్లి తరువాత



45 సం॥ రముల అనుభవముగల భారతదేశములోనే గాక ఇతర దేశాలలో పేరుగాంచిన డా॥ చౌహాన్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) మగవాండ్లు గాని ఆడవాండ్లు గాని గుప్తరోగములవారు మొదటిదినమే వచ్చి డాక్టరు గారిని సంప్రదించి సరికొత్త యౌవనము పొందండి. డాక్టరుగారు లక్షలరోగులకు బాగుచేసినవారు.

ఒకవేళ చికిత్సతములో చెడుపనులవల్లనైన, మరియు పెద్ద వయస్సులో బలహీనతవల్లనైన, మరియు వివిధములవల్లనైన బలహీనము కల్గినయెడల మీరు భయపడకూడదు. డాక్టరువద్దకు వచ్చి మీ జీవితము ఎప్పటికి సుఖముగా నుంచుకోగలరు.

ముఖ్యవిషయము :- ప్రతిఒక్క బలహీనత, జ్ఞాపకశక్తిలేదా! మీరు తిన్న అన్నము శరీరానికి పట్టక బలహీనత ఉన్నయెడల, మూత్రము యొక్క ఏరోగమైన, పైల్స్, దమ్ము ఏవిధమైన మీకు సంకోచములేకుండ బాగు చేయబడును. నరముల బలహీనత బిజిలిమిషన్‌లతో చేయబడును ఒకే రోజు బాగుగా చేయబడును.

సంప్రదింపు సమయము :- ఉ॥ గం. 9-00 నుండి 1-00 వరకు
సా॥ 5-00 గం. నుండి 9-00 వరకు

మేనేజర్: కుల్దీప్ మెడికల్ హాల్

(1947 స్థాపితము)

ముకరంజాహిరోడ్, మోజంజాహిమార్కెట్ వద్ద, హైదరాబాద్

సెంట్రల్ రైల్వే - టెండర్ నోటీస్

దిగువ సుదాహరించిన పనికి 10-3-66 మధ్యాహ్నం 13-00 గం. వరకు వర్సంటేజ్ పద్ధతులపై నిర్ణీత ఫారములలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	పనియొక్క అంచనావిలువ	చెల్లించవలసిన డిపాజిట్ సెక్యూరిటీ డిపాజిట్	ధరావతు పైకం	మొత్తండిపాజిట్ పైకం	పూర్తిచేయవలసినగడువు
బెల్లంపల్లి: సి. అండ్ డబ్ల్యు. సౌకర్యముల ఏర్పాటు (బ్రిటిష్ బ్లాకు మరియు హాయిస్టుతో 7 టన్నుల గ్యాంట్రీ, టి. ఎస్. ఆర్. ఆఫీసు, సిక్ లైన్లపై కవర్ చేయుట).	రు. 51,000/-	255/-	1,020/-	1,275/-	6 నెలలు

ఇతర వివరములు టెండర్ ఫారములు ప్రతి ఖరీదు రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

హైదరాబాదు, ఫిబ్రవరి 23

మిరపకాయలు	280-00	290-00
ఉల్లిగడ్డ	14-00	25-00
చింతపండు	90-00	150-00
నువ్వులు	150-00	180-00
కుసుమలు	89-00	9 -00
ఆముదాలు	108-00	1 0-00
వెరుశనగపప్పు	134-00	135-00
ధనియాలు	225-00	230-00
ఎల్లిపాయలు	42-00	55-00
పసుపుగోల	80-00	110-00
పసుపుకాడి	90-00	100-00
ఉలవలు	67-00	69-00
బెల్లము	35-00	49-000
తయిదలు	68-00	70-00
కందులు పె॥	75-00	85-00
కందులు చి॥	72-00	75-00
పెసర్లు	8 -00	88-00
మినుములు	72-00	81-00
శనగలు	118-00	12 -00
పత్తిగింజలు	64-00	65-00
మినుప పప్పు	101-00	103-00
పెసర పప్పు	116-00	119-00
కందిపప్పు పె॥	105-00	108-00
కందిపప్పు చి॥	94-00	96-00
శిరిశనగపప్పు	78-00	86-00
బొబ్బెరలు	94-00	95-00
అనుములు	4-00	75-00
బప్పీ గోధుమలు	120-00	130 0
శర్బతీ ,,	120-00	130-00
ఎర్రిబి ,,	118-00	20-00
మక్కలు	116-00	120 00

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

(డైరెక్ట్ డివిజన్)

నెం. 17946 తేది: 23-2-66

డెయిలీ న్యూస్, మిలాప్‌లో 18-2-1966 న గోలకొండ పత్రికలో 21-2-66 న ప్రచురించబడిన టెండర్ నెం. 5406/P5/PRS తేది: 17-2-66 లోని మూసీనదికి రెండువైపుల సుడేక్ పికప్‌కు డైరెక్ట్ లైన్లు వేయుటకు సంబంధించిన 1వ అంశం, ఇందుమూలమున రద్దుచేయబడినది: పైన పేర్కొన్న పనికి టెండర్లు కోరడంలేదు.

కె. ఎస్. వెంకటాచార్
ఎక్జిక్యూటివ్ ఇంజినీర్ డైరెక్ట్

రేపే సా॥ 2-30కు గొప్ప విడుదల

రాహత్ - ముషీరాబాద్

చందమామ ఫిల్మ్స్:

దొరికితే దొంగలు

దా: ఎన్. టి. రామారావు, జమున, గుమ్మడి, రేలంగి.

దర్శకత్వం: సుబ్రహ్మణ్యం.

నేడే ఆఖరి రోజు: ప్రేమించి చూడు

రేపే సా॥ 2-30కు పునః ప్రారంభం

ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్:

పునర్జన్మ

నిర్మాత: ఎ. వి. సుబ్బారావు

దర్శకుడు: కె. ప్రత్యగాత్మ

దా: ఎ. నాగేశ్వరరావు, కృష్ణకుమారి, గుమ్మడి, పద్మనాభం, సూర్యకాంతం.

అజంతా - సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-నవయుగ

రేపు నుండి నవరసంయుక్త వారం

ప్రతిన్నివేళం, ప్రతినృత్యం, ప్రతి సాహసకృత్యం, ప్రేక్షకులను తన్మయులనుచేయుచున్నది.

గౌరి ప్రొడక్షన్స్

లోగుట్టు పెరుమాళ్లు కెరుక

(తెలుగు)

నిర్మాత: వై. వి. రావు

సంగీతం: కోదండపాణి

దా: శోభనబాబు, గుమ్మడి, పద్మనాభం, అల్లు రామలింగయ్య, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి, రామకృష్ణ, పేకేటి, కె. వి. ఎస్. శర్మ, రాజశ్రీ, గీతాంజలి, వాణిశ్రీ.

అశోక్ హైదరాబాద్ అలంకార్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు ప్రకాశ్ - నిజామాబాద్

రేపటి నుండి: రీగల్ - హైదరాబాద్

-పూర్ణా పిక్చర్స్ రిలీజ్

రంజీ ట్రాఫీ టోర్నమెంట్

వరుసగా ఎనిమిదవసారి బొంబాయి జట్టు విజయం

జైపూర్, ఫిబ్రవరి 28

బొంబాయి జట్టు ప్రపంచ క్రికెట్ పోటీలలో కొత్త రికార్డు స్థాపించింది. రాజస్థాన్‌పై ఎనిమిది వికెట్ల తేడాతో రంజీ ట్రాఫీ ఫైనల్ గెలుచుకోవడంతో ఈ రికార్డు స్థాపించబడింది. బొంబాయి జట్టు రంజీ ట్రాఫీ ఫైనల్ గెలవడం ఇరవయవసారి. బొంబాయి రంజీ ట్రాఫీ మాత్రమే కాకుండా అఖిలభారత పాఠశాలల మరియు విశ్వవిద్యాలయాల ట్రాఫీలను కూడా గెలుచుకోవడంతో భారత దేశపు క్రికెట్ చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకొంది.

ఇంతకుముందు రెండుసార్లు వరుసగా ఫైనల్‌లో రాజస్థాన్ జట్టుపై బొంబాయి జట్టు ఇన్నింగ్స్ విజయం పొందిచగలిగారు. ఈసారి అలాగాకుండా ఎనిమిది వికెట్ల తేడాతో గెలుచుకొంది. తోషీ సుందరం రాజస్థాన్ జట్టులో ఎనిమిదవ వికెట్టుకు 51 పరుగులుచేసి తమ జట్టుపై బొంబాయి ఇన్నింగ్స్ విజయం పొందకుండా చూశారు.

బొంబాయి జట్టులోని అజిత్ వాడెకర్ రంజీ ట్రాఫీ పోటీలలో ఇప్పటివరకు 2021 పరుగులు సాధించారు. ఈ విధంగా 2000 పైగా పరుగులు పొందించినవారు ఇదివరకు బొంబాయి రంజీ ట్రాఫీ చరిత్రలో ఎనిమిదిమంది మాత్రమే ఇతడు 1958-59 లో ప్రప్రథమంగా రంజీ ట్రాఫీలో పాల్గొన్నాడు. ఈ సంవత్సరం ఇతడు బొంబాయి జట్టు గెలుపొందడానికి బాటగులోనే కాకుండా స్లిప్‌లో బంతిని పట్టుకోవడంలో కూడా అత్యంత ప్రజ్ఞ చూపి తోడ్పడ్డాడు. ఈ సంవత్సరం ఇతడు మొత్తం రంజీ ట్రాఫీ మ్యాచ్‌లలో 692 పరుగులు సాధించాడు. ఇంతకుముందు రంజీ ట్రాఫీలో బొంబాయి ఆటగాడు చందూసాధ్యతే 699 పరుగులూ, రూసీమోడీ 1003 పరుగులూ ఒక సీజన్‌లో చేయగలిగారు

స్కోరు వివరాలు:- రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్ 125 పరుగులు బొంబాయి మొదటి ఇన్నింగ్స్ 382 పరుగులు, రాజస్థాన్ రెండవఇన్నింగ్స్ 288 పరుగులు, బొంబాయి రెండవ ఇన్నింగ్స్ 2 వికెట్ల నష్టానికి 32 పరుగులు.

జయపూర్ మహారాణి గాయత్రి దేవి విశేషలకు ట్రాఫీనహూకరించింది.

నేషనల్ టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్

రైల్వే జట్టుపై ఆంధ్రప్రదేశ్ జట్టు ఘనవిజయం

అలీఘర్, ఫిబ్రవరి 28

ఇక్కడ జరుగుతున్న 19 వ నేషనల్ మరియు అంతర్ రాష్ట్రీయ టేబుల్ టెన్నిస్ గ్రూప్ 2 పురుషుల పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు బలవత్తరమైనరైల్వే జట్టును ఓడించి ప్రేక్షకులలో సంభ్రమాశ్చర్యాలు కలుగజేసింది. తమపురుషులపోటీలు రెట్టా-టెల్లకప్పుకొరకు జరుగుతున్నాయి. రైల్వే జట్టులో పి. పి. హోల్డాంకర్, జి. రంగనాయకులు మరియు జి. జగన్నాథ్ లాంటి హేమాహేమీలతో కూడుకొన్నది. వీరు ఆంధ్రప్రదేశ్ నవయువకులతో కూడుకొన్న జట్టు ధాటికి తట్టుకోలేక తలవంచవలసివచ్చింది. ఈ జట్టులో ఖాసింఅలీ, రణధీర్ రెడ్డి ఉన్నారు. ఆంధ్ర జట్టు విజయానికి ముఖ్యకారకుడు ఖాసింఅలీ. ఇతడు వరుసగా ముగ్గురు రైల్వే ఆటగాళ్లను ఓడించాడు. ఇతడు ఇదివరకు జూనియర్ నేషనల్ ఛాంపియన్‌షిప్‌ను గెలుచుకొన్నాడు. మిగిలిన రెండు పోటీలలో రణధీర్ రెడ్డి గెలుపొందాడు. విజయలక్ష్మీకప్ కొరకు జరుగుతున్న నేషనల్ ఛాంపియన్‌షిప్ స్త్రీల పోటీలలో మద్రాస్ జట్టు ఢిల్లీ జట్టును 3-2 తేడాతో ఓడించి ఈ పోటీలలో ముందడుగులోఉంది. వీరు నిన్న పంజాబు జట్టును ఓడించారు.

గ్రూప్ 1 పోటీలలో మహారాష్ట్ర స్త్రీల జట్టు ఈ రోజు వీరోరు జట్టును 3-0 తేడాతో ఓడించారు వీరు ఇంతకుముందు ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ జట్లను కూడా ఓడించారు.

.....

లాంగ్‌జంప్‌లో క్రొత్త ప్రపంచ రికార్డు స్థాపన

న్యూయార్క్, ఫిబ్రవరి 28

టాటియానా షెవెల్కనోవ్ అనే పేరుగల ఒక రష్యన్ బాలిక స్త్రీల లాంగ్‌జంప్‌లో క్రొత్త రికార్డు స్థాపించింది- ఈ బాలిక 21 అడుగుల 5వ్వర అంగుళాలు దుంకడంతో ఈ రికార్డు నెలకొల్పబడింది- ఇంతకుముందు లాంగ్‌జంప్‌లో స్త్రీల రికార్డు 20అడుగుల 10 అంగుళాలు ఈ రికార్డు గత సంవత్సరం బ్రిటన్ దేశపు మేరీరాండ్ లాన్ ఏంజలిస్‌లో నెలకొల్పింది.

పటన్‌చెర్వు బ్లాక్‌లోని సర్పంచుగార్లకు మరి తదితర పెద్దలకొక విన్నపము

మహాభారతఘట్టంలో శ్రీకృష్ణుడు అర్జునునికి రథసారథియైన, అర్జునుడు జయముపొంది "విజయుడు" అను గొప్పపేరు పొందికూడ శ్రీకృష్ణుని సారథిగా భావించక సాష్టాంగ నమస్కారములతో పెద్దగా గౌరవించెను అట్లే మన బ్లాకు పెసిడెంటుగారుకూడ విజయుడయ్యారు. విజయుడు కృష్ణుని పరిగా గౌరవించి కీర్తి గడి చెప్పి వీరుకూడ అట్టివారే. పెద్దలు వారిఅభ్యర్థనచేసుకొనినవారిని, స్వార్థానికై వినియోగించుకొనక మోసాలకు గురికాక ప్రజలను కష్టనష్టాలకు గురికాకుండ చూచుకోగలరు. ముందట ఏ పెద్దలు ఎంత గౌరవించరో ప్రస్తుతమెంత గౌరవిస్తున్నారో అంతా విదితమే. తెల్లను నల్లచేయు వారెక్కువవారని నల్లను తెల్లచేయువారల్పము.

కనుక పై ప్రవాసినదానిని చక్కగా గ్రహించగలరని మనవి.

ఇట్లు

ఎమ్. నారసింహారెడ్డి.

పటన్‌చెర్వు బ్లాక్, జిల్లా మెదక్.

మహారాష్ట్రలో నియోజక వర్గాల నిర్ధారణ

న్యూఢిల్లీ, ఫిబ్ర 28

లోక్‌సభకూ, రాష్ట్రాల శాసనసభకూ ఎన్నికలకుగాను మహారాష్ట్రకు వివిధ నియోజక వర్గాల కింద నిర్ధారిస్తూ, నియోజక వర్గాల నిర్ధారణ సంఘం తుది ప్రతిపాదనలను ప్రకటించింది. ఈ సందర్భంలో ఆక్షేపణలనూ సూచనలనూ కూలంకషంగా పరిశీలించిన మీదట తేసిన ఈ ప్రతిపాదనలలో, మహారాష్ట్రలో వివిధ నియోజక వర్గాలు, వాటి విస్తీర్ణం, మొదలైన వివరాలు యివ్వబడినాయి.

నియోజక వర్గాల నిర్ధారణ సంఘం చేసిన ప్రతిపాదనల ప్రకారం, మహారాష్ట్ర, లోక్‌సభ ఎన్నికలకుగాను, 45 పార్లమెంటరీ నియోజక వర్గాల కింద విభజించబడుతుంది. వీటిలో 8 సీటు షెడ్యూల్డు కులాల అభ్యర్థులకూ, 8 సీట్లు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకూ నిర్దేశించబడినాయి.

రాష్ట్ర శాసన సభకు ఎన్నికల విషయంలో, మహారాష్ట్ర, 270 నియోజక వర్గాల కింద విభజింపబడుతుంది. వీటిలో 75 సీట్లు షెడ్యూల్డు కులాల అభ్యర్థులకూ, 16 సీట్లు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకూ నిర్దేశించబడినాయి.

.....

రక్షణ సామగ్రుల ఉత్పత్తి కార్యక్రమం

జాతీయ సైనిక విద్యార్థిదశాన్ని విస్తరించాలని సూచన

న్యూఢిల్లీ, ఫిబ్ర 28

రక్షణ మంత్రిత్వ శాఖకు చెందిన పార్లమెంటు సభ్యుల యిష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సమావేశం యివాళ యిక్కడ జరిగింది రక్షణ మంత్రి, శ్రీ వై. బి. చావన్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి హాజరైన పార్లమెంటు సభ్యులు రక్షణ సామగ్రుల ఉత్పత్తి కార్యక్రమం పట్ల ఎంతో ఆసక్తి వ్యక్తపరిచారు.

తాష్కెంట్ ప్రకటనలోని కొన్ని అంశాలపై యీ సమావేశంలో చర్చ జరిగింది. భారత-పాకిస్తాను దేశాల సేనా ప్రధానుల మధ్య కుదిరిన ఒప్పందం పై కూడా చర్చ జరిగింది.

పాకిస్తానుతో యిటీవల జరిపిన సంక్షుభిత సందర్భంగా భారత అనుభవాన్నిబట్టి, భారత రక్షణ దళాల లోటుపాట్లను గుర్తించి వాటిని మరింత పటిష్టం చేసుకోవాలని పార్లమెంటు సభ్యులు సూచించారు.

భారత-పాకిస్తాన్ దేశాల సంఘర్షణ సందర్భంగా, జాతీయ సైనిక విద్యార్థి దళం వహించిన ప్రయోజనకర పాత్రను సభ్యులు ప్రశంసించారు. ఆ దళాన్ని పెంపొందించే కార్యక్రమాన్ని కొనసాగించాలని వారు సూచించారు

.....

హరిద్వార్‌లో దక్షిణ భారత ధర్మశాల

హైదరాబాద్, ఫిబ్రవరి 28

స్వామి బ్రహ్మానంద ఇట్లా విజ్ఞప్తి చేస్తున్నారు: యాత్ర రూపేణా వచ్చే యాత్రికులకు ఉచిత నివాస సౌకర్యము ఉద్దేశించబడి, పదకొండు వేల రూపాయలతో గంగా తీరమందు స్థలము కొనుగోలుచేసి, నాలుగు వైపులా బాండరీ గోడలున్నూ ఆందులో ఇప్పటివరకు రెండు గదులున్నూ నిర్మించబడి యున్నవి. కట్టడపు ప్లాను యాళయి గదులు నిర్మించుటకు నిర్దేశించబడి, మునిసిపల్ శాంక్షన్ పొంది యున్నది. ఈ ధర్మశాల సంపూర్తి యగుటకు సుమారు లక్షాయాళయివేల రూపాయలు మదింపు వేయబడి యున్నది. ఈసంస్థ సేవలను దక్షిణ భారతీయుల ఆర్థిక సహకారము మీదనే ఆధారపడి యున్నది. కనుక దక్షిణ భారతీయులందరూ యీసంస్థ అభివృద్ధి పొందుటకు తోడుపడి వారి వారి యుదార విరాళ మొత్తములను ఈదిగువ చిరునామాకు పంపించగలందులకు ప్రార్థన పూర్వకముగా అర్థించు చున్నాను: స్వామి బ్రహ్మానంద శంకర భవనము హైలానగల్లి హరిద్వారం హిమాలయములు.

.....

భారతీయ వైద్య పట్టప్రదానోత్సవం

హైదరాబాద్, ఫిబ్రవరి 28

భారతీయ వైద్యశాస్త్ర పట్టప్రదానోత్సవము చార్మినార్ వద్ద నున్న నిజామియా వైద్యశాల ఆవరణలో మార్చి 17వతేదీ సాయంత్రము 3-30 గంటలకు జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి సాక్షితో న్యాసమిస్తారు.

ఈ సందర్భములో డిప్లొమాలు పొందదలచినవారు మార్చి 15వ తేదీలోపల భారతీయ వైద్యసంస్థ కార్యదర్శి పేరిట పదిరూపాయలు పంపుతూ, దరఖాస్తు చేయాలి. దానికి సంబంధించిన వివరాలను మోతిగల్లిలోని భారతీయ వైద్యసంస్థ కార్యాలయములో తెలుసుకోవచ్చునని సంస్థ కార్యదర్శి శ్రీ హనుమంతరెడ్డి ప్రకటించారు.

ఐ.ఏ.సి. విమానాలకు సంభవించిన ప్రమాదాలు

న్యాయమూర్తిచే విచారణ జరపబడగలదని డాక్టర్ సంజీవరెడ్డి వెల్లడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

పాలం విమానాశ్రయంలోనూ కాశ్మీర్‌లోనూ ఇండియన్ ఎయిర్ లైన్సు సంస్థకుచెందిన విమానాలకు యిటీవల సంభవించిన ప్రమాదాలను గురించి న్యాయమూర్తిచేత విచారణ జరిపించబడుతుందని కేంద్ర రవాణా, విమానయానం, పిల్లింగు, యాత్రిక వ్యవహారాల మంత్రి డాక్టర్ నీలమ్ సంజీవరెడ్డి, తమ మంత్రిత్వశాఖ శాఖాలుకు పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సమావేశములో చెప్పడి చారు. సహాయ మంత్రి శ్రీ సి. యం. పూనాచా, ఉపమంత్రి శ్రీమతి జహాన్‌ారా జైపాల్ సింగులు కూడా ఈ సమావేశానికిహాజరైనారు.

అస్సాంలో ప్రయాణికులను చేరవేసే హెలికాప్టర్ విమానసర్వీసులను, నిర్వహించాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి ప్రస్తుతంలేదనీ, ప్రయివేటుసంస్థలు ముందుకువస్తే, ప్రభుత్వానికి ఎట్టి అభ్యంతరం లేదని డా॥ రెడ్డి చెప్పారు. అయితే అస్సాం రాష్ట్రంలోని వివిధ పట్టణాలను కలుపుతూ, చిన్నరకము ప్రయాణికుల విమానాలను నడిపే విషయము ఆలోచనలో వున్నదన్నారు. పాసిఘాట్‌లో విమానాశ్రయ నిర్మాణానికి వేరొకస్థలం ఎంచుకోవడం జరిగిందనీ తెంగుపూరు విమానాశ్రయములో అరకు వేను విస్తృతం చేయడానికి 58 లక్షల రూపాయల వ్యయంతో చతుర్థ ప్రణాళికలో పథకము అమలు జరుపబడుతుందనికూడ ఆయనచెప్పారు

ఇండియన్ ఎయిర్‌లైన్సు సంస్థ తమ సర్వీసులను మాటికి 80 వంతులు కల్గిన తేళల ప్రకారం నిర్వహిస్తున్నదనీ ప్రతికూల వాతావరణం కారణంగా మిగిలిన మాటికి 20వంతులుఆపివ్యాలు జరుగుతున్నాయని చెప్పారు.

రేవులలో పనిచేస్తున్న "బి" తరగతి కార్మికులను పెర్మనెంటుచేసే విషయం పరిశీలనలో వున్నదనీ, హిందూస్థాన్ ఆయిల్ రిఫైనరీస్ నిర్దిష్ట పథకంమేరకు కొనసాగగలదనీ, ఢిల్లీ నగర రవాణా ఉన్నత వ్యవహారణను పరిశీలించడానికి సరైన విచారణ సంఘాన్ని నెలకొల్పాలని కొందరు సభ్యులుచేసిన సూచనకు దేశీయాంగ మంత్రిత్వశాఖతో సంప్రదించి పరిశీలించగలమని డాక్టర్ రెడ్డి చెప్పారు.

తాష్కెంట్ ఒప్పందం ప్రకారము భారతదేశానికి తిరిగి అప్పగించవల్సి వున్న రోడ్లు (వస్తుతము పాక్ ఆక్రమణలో వున్నవి) బాగుచేసే విషయంలో, వాటిని పూర్తిగా మన ఆధీనముచేసిన తర్వాత పంచనాలు తయారుచేస్తారనీ పాకిస్తాన్ విధ్వంసక చర్యలవల్ల పంజాబులో నష్టమైన రోడ్లు బాగుచేయడానికి 44 లక్షల రూపాయలు మంజూరు చేయబడ్డాయనికూడా ఆయనచెప్పారు

—

శ్రీ శాస్త్రి గౌరవార్థం హంగరీ తపాలా బిళ్ళ

వియన్నా, ఫిబ్ర 28

శ్రీ శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి గౌరవార్థం హంగరీ ప్రభుత్వ తంతి తపాలాశాఖ ప్రత్యేక తపాలా బిళ్ళను విడుదలచేయ నిశ్చయించింది.

సెంట్రల్ రైల్వే వేలం ప్రకటన

భారతాధ్యక్షుని తరపున సికింద్రాబాద్ సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ సూచనల ప్రకారం వరంగల్ రైల్వే స్టేషన్‌లో హాక్కులేనట్టి డెలివరీకాబట్టి గుడ్స్ పార్సిళ్ళను వరంగల్ రైల్వే స్టేషన్‌లో ప్రకటించిన జాబితా ప్రకారము 12-3-66 శనివారం ఉ॥ 10-0 గంటలకు వేలం చేయబడును.

పై వేలము ఇండియన్ రైల్వేల చట్టం 55, 56 సెక్షన్‌ల ప్రకారం నిర్వహించబడును. వేలమునకు గల వస్తువులు వేలమునకు రెండు రోజుల ముందు తనిఖీ చేసుకోవచ్చును.

కె. మూసా అండ్ సన్స్
పాప్యులర్, లోనపైడ్, ప్రభుత్వ, పబ్లిక్ సెంట్రల్ రైల్వే ఆక్షనీర్స్ దివాన్‌దేవిడి, హైదరాబాద్-2 ఆం.ప్ర
ఫోన్: 44111 గ్రామ్స్ "ఆక్షనీర్స్"

మా క్లయింట్లు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

సూపర్‌వైజింగ్ స్టాఫ్ కోవరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్

(రిజిస్టర్డు నెం. టి.ఎ. 814) స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాబిల్డింగ్, బ్యాంకుపీఠం హైదరాబాద్-1. (ఆంధ్రప్రదేశ్) వారు దిగువ నుదాహరించిన ప్లాట్లస్థలమును కొనుటకు నిశ్చయించుకున్నారు.

1. ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్, ముషీరాబాద్ సమీపమున గగన్ మహల్‌లో ఉత్తరం: సంగమేశ్వరాలయం, దక్షిణం: ప్రతిపాదితమైనరోడ్, తూర్పు: శ్రీరామ కృష్ణారెడ్డి మరియు శ్రీ వండి బాలనర్సయ్యలకు చెందిన స్థలములు, పడమర: శ్రీ మహమ్మద్ వరూఖ్‌కు చెందిన స్థలము హద్దులలో గల సర్వేనెంబర్లు: 94, 95, 118 నుండి 116 (పాత) మరియు 186 యొక్క భాగములో ఏర్పాటైన ప్లాట్లు: విశాలం: 5 ఎకరముల 28 గుంటలు మరియు ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్, ముషీరాబాద్ సమీపమున బజారంలో ఉత్తరం: శ్రీ బి. రంగారెడ్డి స్థలం, దక్షిణం: శ్రీ అచ్చయ్య స్థలం, తూర్పు: శ్రీ నవాబ్ పాషా అని పిలువబడే అబ్దుల్ నయీమ్ స్థలం, పడమర: శ్రీ బి. రంగారెడ్డి స్థలం, హద్దులలోగల సర్వే నెంబర్లు: 146 మరియు 149ల భాగములో ఏర్పాటైన ప్లాట్లు విశాలం: 2 ఎకరముల 18 గుంటలు. పై ప్లాట్లన్నీ 28 నుండి 30, 32 నుండి 38 తో సహా హైదరాబాద్ బజారం నివాసి. శ్రీ హాజీ మహమ్మద్ అబ్దుల్ అజీజ్, కుమారుడు హాజీ మహమ్మద్ ఇసాక్‌కు చెందినవి.

2. ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ జిమ్‌ఖానా నివాసి శ్రీ చింతలపల్లి అచ్చయ్యగార్కి చెందినవి, ఆంధ్రప్రదేశ్ హైదరాబాద్ ముషీరాబాద్ సమీపమున బజారంలో, ఉత్తరం: శ్రీ మహమ్మద్ ఉమర్‌కు చెందిన స్థలం, దక్షిణం: శ్రీ మహమ్మద్ ఇబ్రాహీంకు చెందిన స్థలం, తూర్పు: పడమర: శ్రీ మహమ్మద్ ఇసాక్‌కు చెందిన స్థలముల హద్దుల మధ్యగల సర్వే నెంబర్లు 143, 144 లలో ఏర్పాటైన ప్లాట్లు నెంబర్లు 27 నుండి 29, 31 నుండి 33 మరియు 45లు విశాలం 21 గుంటలు.

పైన పేర్కొన్న ప్లాట్లకు ఎవరికయిన ఏ విధమైన, బాకట్టు, ధార్జా, లీజ్ లేక ఏ ఇతర విధమైన హక్కు, ఆక్షేపణ, అభ్యంతరం, దస్తావేజు అధికార పూర్వకమైన హక్కుకలిగి యుండేయెడల ప్రకటన తేదీనుండి 15 రోజులోపు ఆఫీసు పనివేళలలో మా కార్యాలయానికి అందజేయవలెను. గడువు దాటిన తరువాత వచ్చే ఆక్షేపణలన్నియు చెల్లనివని తెల్పనైనది.

25, అమృత్‌నగర్, బ్యాంక్ వీధి, హైదరాబాద్-1. (ఆం.ప్ర) ఫోన్: 46211.

కింగ్ అండ్ పార్ట్రిడ్జ్
అడ్వొకేట్స్ అండ్ సొలిసిటర్స్.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

డైరెక్ట్ డివిజన్

టెండర్ నోటీసు

1. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ పద్దుకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, పత్తర్‌గట్టి బ్రాంచీలో ధరావతు పైకంను డిపాజిట్ చెల్లించి అట్టి చలాన్‌ను జతపరుస్తూ నిర్దిష్ట ఫారంలో 1-3-66 సా॥ 4-00 గం. వరకు విడి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు ఆదేరోజు సా॥ 4-30కు తెరువబడును.

2. టెండర్ షెడ్యూల్ కై దరఖాస్తు 26-2-66 వరకు తీసుకోబడును. టెండర్ ఫారములు దిగువ సంతకం చేసిన వారినుండి 26-2-66 నుండి 28-2-66 వరకు టెండర్ ఫారం ఖరీదును స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ పత్తర్‌గట్టి బ్రాంచీలో చెల్లించి చలాన్ చూపి పొందవచ్చును.

3. ఏ కారణం చూపక ఏ టెండరయిన తిరస్కరించుటకు లేక అంగీకరించుటకు మున్సిపల్ కార్పొరేషన్ స్థాయీ సంఘానికి హక్కుగలదు.

4. ఇతర సమాచారమును దిగువ సంతకం చేసిన వారి కార్యాలయం నుండి ఆఫీసువేళలలో పొందవచ్చును.

క్రమ సంఖ్య	వివరములు	అంచనా విలువ	ధరావతు పైకం	టెండర్ ఫారం ఖరీదు	గడువు
		రు.			
1	మూర్కినాల పార్టు I నిర్మాణం.	50,000/-	1,250/-	4/-	3 నెలలు
2.	,, పార్టు II ,,	50,000/-	1,250/-	4/-	3 నెలలు
3.	మంక్ పేటలో (పురుషుల) పాయిఖానా, స్నానపాల నిర్మాణం.	12,000/-	300/-	3/-	2 నెలలు
4.	,, ,, (స్త్రీల)	12,000/-	300/-	3/-	2 నెలలు

(కె. ఎస్. వి. చార్)
బి ఎస్‌సి., బి.ఇ.ఎ ఎమ్ ఇ.ఇ.
ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, (డైరెక్ట్ డివిజన్)
హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్.

సర్దార్ మహల్,
చార్మినార్
హైదరాబాద్.

రేపే సా॥ 2-30కు పునః ప్రారంభం

పద్మినీ పిక్చర్స్:

వీరపాండ్య కట్టబ్రహ్మణ

(గేవాకలర్)

దా: ఎస్. వరలక్ష్మి, పద్మిని, రాగిణి, శివాజీగణేశన్, జెమినీగణేశన్.

దర్శకత్వం: బి. ఆర్. పంతులు.

దీపక్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-ఎస్. ఎస్. ఎ. పి. రిలీజ్

సెంట్రల్ రైల్వే - టెండర్ నోటీస్

దిగువ నుదాహరించిన పనికి 9-3-66 మధ్యాహ్నం 18-00 గం. వరకు వర్సంబేట్ పద్ధతులపైన నిర్దిష్ట ఫారంలో సీల్డుటెండర్లు కోరబడుచున్నవి.

పని పేరు	పనియొక్క అంచనావిలువ	సెక్యూరిటీ డిపాజిట్	ధరావతు పైకం	మొత్తండిపాజిట్ పైకం	పూర్తిచేయవలసినగడువు
		చెల్లించవలసిన డిపాజిట్			
వార్డులాలాగూడ: సికింద్రాబాద్, వార్డులాలాగూడ కాలనీలో ప్రస్తుతంవున్న డైరెక్ట్ పద్ధతికి అభివృద్ధి పనులు.	రు. 1,08,000/-	540/-	2,160/-	2,700/-	6 నెలలు

ఇతర వివరములు టెండర్ ఫారములు ప్రతికి రు. 2/- (రెండు రూపాయలు) చెల్లించి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (కన్‌స్ట్రక్షన్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

రేపే మధ్యాహ్నం 12-30కు గొప్ప విడుదల

బాధలకంటె బాధ్యతలు ఎక్కువ, అట్టి దివ్య సందేశాన్నిచ్చే అత్యుత్తమ వినోదాత్మక చిత్రం.

సర్గం చిత్రాన్:

* ఇన్సాఫ్ *

(కొంత భాగం హైదరాబాద్‌లో తీయబడింది)

దా: పృథ్వీరాజ్, దారాసింగ్, ప్రవీణ్ చౌదరి ఆజాద్, ఇందిర, సుందర్, టున్‌టున్, జానీవిస్కీ, నిరంజన్ శర్మ, కామెడి, అమర్, హెలెన్, లలితాపావర్, షేరి.

దర్శకత్వం: రాధాకాంత్

సంగీతం: ఉషాఖన్న

అశోక్ హైదరాబాద్ ఆషా (కాలిండ) హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారములు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

మరియు మెజిస్టిక్ - బాల్కా

-జగన్ పిక్చర్స్ రిలీజ్

Edited printed and published by N. Narothama Reddy
M. A. for Printingkonda Publications Ltd
at Golkonda ho Gol Press Hyderabad